


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 64, పేజీలు - 08

గురువారం, ఆగష్టు 7, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## లెక్కేలేని ట్రంప్ తిక్క

**- భారత్ పై మరో 25 శాతం సుంకం విధించిన ట్రంప్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిక్కకు లెక్క లేకుండా పోతోంది. కోపం వచ్చిన ప్రతి దేశంపై టారిఫ్‌లతో విరుచుకుపడుతున్నారు. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు ఆపేది లేదని ఇండియా చెప్పడంతో కోపగించుకున్న ఆయన మరోసారి పాతిక శాతం టారిఫ్ పెంచుతున్నట్లుగా

2లో..

## అమెరికా చర్యలు అన్యాయం

**- ట్రంప్ అదనపు టారిఫ్ లపై కేంద్రం స్పందన**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్‌తో వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా మరోసారి కఠినంగా వ్యవహరించింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని కారణంగా చూపుతూ, ఇక్కడి నుంచి వచ్చే దిగుమతులపై ఏకంగా 25 శాతం

2లో..

## జన్ ధన్ ఖాతాదారులకు ఆర్‌బీఐ కీలక ప్రకటన

- రీ-కేవైసీకి సెప్టెంబర్ 30 ఆఖరి గడువు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాదారులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఒక ముఖ్యమైన ప్రకటన జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న జన్ ధన్ ఖాతాదారులు సెప్టెంబర్ 30 నాటికి తమ రీ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

2లో..

# మోదీపై ధ్వజమెత్తిన రేవంత్ రెడ్డి

**- జంతర్ మంతర్ ధర్నాలో రేవంత్**



- రాహుల్ గాంధీని ప్రధాని చేసి బీసీలకు రిజర్వేషన్ ఇస్తాం
- గల్లీలో ఉండలేక ఢిల్లీలో తేల్చుకుందామని చలో ఢిల్లీ
- బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన మోదీకి లేదు
- టిఆర్ఎస్ కు తెలంగాణలో పేగుబంధం కూడా తెగిందా?

**హైదరాబాద్** బీసీ రిజర్వేషన్లను ప్రధాని మోదీ, బీజేపీ అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జంతర్ మంతర్ లో బీసీ బిల్లును ఆమోదించాలంటూ రేవంత్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఇందులో ప్రసంగించిన రేవంత్ రెడ్డి కేంద్రంతో పాటు కేటీఆర్ పైనా విరుచుకుపడ్డారు. కేసీఆర్ బలహీన వర్గాల పై కక్ష కట్టి రిజర్వేషన్లు 50 శాతం మించకుండా చట్టం తెచ్చారు. ఆ చట్టం ప్రస్తుతం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచకుండా నిషేధం విధించింది. ఆ చట్టం వల్లే ప్రజలకు అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీ చేసిన చట్టాలను ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నారని కేంద్రం మెడలు వంచడానికి జంతర్ మంతర్ వేదికగా ధర్నా చేస్తున్నామని రేవంత్ ప్రకటించారు. దేశంలో కీలక రాజకీయ పార్టీల మద్దతు కోసం, వారి దృష్టికి తెలంగాణ బీసీల సమస్యను తీసుకురావడానికి ఇక్కడ ధర్నా చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో చేస్తే అతి తెలంగాణకే పరిమితమవుతుందని ఇప్పుడు ధర్నా గురించి దేశం మొత్తం చర్చిస్తోందన్నారు. మోదీని గద్దె దించుతాం రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామని ప్రకటించారు.దేశంలో ఇండియా కూటమి పార్టీలు మనకు అండగా నిలబడ్డారు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాహుల్ గాంధీ పాదయాత్రలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం, కేంద్రం వంద సంవత్సరాలలో కులగణన చెయ్యలేదన్నారు. దేశంలో ఇప్పటివరకు ఉన్న 300 మంది ముఖ్యమంత్రులు చేయలేని పనిని మా మంత్రివర్గం చేసిందని తెలంగాణ రెండవ ముఖ్యమంత్రి గా బీసీ రిజర్వేషన్లు పెంచే అవకాశం నాకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్ లకు అడ్డుపడ్డ కేసీఆర్, బండి సంజయ్, రామచందర్ రావు లేనన్నారు. దేశ ప్రధాని మోడికి సవాల్ విసురుతున్నాను. మీరు బీసీలకు అన్యాయం చేస్తే గద్దె దించుతాం రాహుల్ గాంధీ ని ప్రధాని చేసి మా డిమాండ్ సాధించుకుంటామని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలు గుజరాత్ లో భూములు, ఆస్తులు అడగడం లేదు. బలహీన వర్గాలకు అన్యాయం మోడి చేస్తున్నారు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ బీసీల అవసరం లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఎందుకు ధర్నాకు రాలేదో చెప్పాలన్నారు. కేటీఆర్ ఒక డ్రామా రావు, బీసీ ధర్నా ఆయనకు ఒక డ్రామా లాగా అనిపిస్తోంది. కేసీఆర్ కుటుంబం డ్రామాలతో బతుకుతున్నదని కేటీఆర్ బుద్ధి మారలేదు, అహంకారం తగ్గలేదన్నారు.

2లో..

## నెలాఖరులో చైనా పర్యటనకు మోదీ

**అమెరికాను ఒంటరి చేసే భారీ వ్యూహం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్ మంచితనాన్ని ఆసరాగా చేసుకుని పన్నుల పేరుతో బెదిరిస్తున్న ట్రంప్‌కు షాకిచ్చిందేకు ప్రధాని మోదీ రెడీ అయ్యారు. ఇప్పటికే రష్యాతో స్నేహం వదులుకునేది లేదని ఇండియా స్పష్టం చేసింది. ఇప్పుడు చైనాతోనూ సన్నిహితమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎస్‌సీఓ సమ్మిట్ కోసం చైనాకు వెళ్లనున్నారు. గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటి

2లో..

## పండగలా ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవం

**- కేబినెట్‌లో మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం బుధవారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయం వేదికగా ఏపీ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలపై ఏపీ కేబినెట్ చర్చించింది. అనంతరం పలు కీలక ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో కొత్త బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

2లో..

## రేవంత్ వెనుక ఆంధ్రా పెట్టుబడిదారులు

**- కోమటిరెడ్డి సంచలన ఆరోపణలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మంత్రి పదవి తనకు ఇచ్చి తీరాల్సిందేనని పార్టీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేస్తున్న మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని తాను విమర్శించడం లేదని, కేవలం సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తున్న అన్నారు. అధిష్టానం పిలుపుమేరకే తాను కాంగ్రెస్ లోకి వచ్చానని అధిష్టానం మంత్రి పదవి హామీ ఇచ్చి తీసుకొచ్చిందని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పాలకులు ఎవరైనా సరే డిజిటల్ మీడియా సోదరులను

2లో..

## బీసీలకు బీజేపీ పంగనామం

**- మంత్రి సీతక్క ఫైర్**

- బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి
- బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం ఆవశ్యకత
- రాహుల్ గాంధీపై సీతక్క ప్రశంసలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాహుల్ గాంధీ ఇచ్చిన 'ఎవరెంతో వారికంత' అనే నినాదంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రకుల రెడ్డి సామాజిక వర్గాల నుండి వచ్చినప్పటికీ, వెనుకబడిన వర్గాలకు మద్దతుగా బీసీ రిజర్వేషన్లను ముందుకు తీసుకువస్తున్నందుకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలియజేశారు. ఢిల్లీ వేదికగా ఆమె బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తెలంగాణ గల్లీలలో

2లో..

## ఢిల్లీలో కొత్త పరిపాలనా సౌధం

**- 'కర్తవ్య భవన్'ను ప్రారంభించిన ప్రధాని మోదీ**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలో పరిపాలనా సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. చెల్లాచెదురుగా ఉన్న మంత్రిత్వ శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ, సెంట్రల్ విస్టా

2లో..

## సెప్టెంబర్ 1వ తేదీన ఏపీలో స్కిల్ పోర్టల్ ప్రారంభం

**- గ్రీన్ ఎనర్జీ రంగంలో విస్తృత అవకాశాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్ లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్ లో "సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

2లో..

## కేసీఆర్ చెప్పినట్టుగానే జాగృతి ముందుకెళ్లింది

**- అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, వనరులు, సాంస్కృతిక వైరుధ్య పరిరక్షణ కోసం ఏర్పాటైనదే జాగృతి అని చెప్పారు.

2లో..

## అది బీసీ సభ కాదు.. గాంధీ కుటుంబ భజన సభ

- రాజకీయ ఒత్తిడితోనే ఢిల్లీలో రేవంత్ రెడ్డి సభ ఏర్పాటు
- హామీ నిలబెట్టుకోకుండా బీజేపీపై కాంగ్రెస్ నిందలు వేస్తోంది
- ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తాం

3లో..



## రాష్ట్రపతి ఆమోదం లభించేవరకూ పోరాటం

- తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయి
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని విమర్శ
- బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందే వరకూ పోరాటం ఆపేది లేదని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ



2లో..

# లెక్కలేని ట్రంప్ తిక్క

ప్రకటించారు. దీంతో టారిఫ్ మొత్తం యాభై శాతం అయింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు చేస్తున్నందున భారత ఉత్పత్తులపై అదనపు 25 శాతం సుంకం విధిస్తున్నట్లుగా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై సంతకం పెట్టారు. ఆగస్టు 7, 2025 నుంచి అమలులోకి వస్తుంది. సెప్టెంబర్ 17, 2025 వరకు కొన్ని మినహాయింపులు ఉంటాయి. తాజా ఆదేశాల ప్రకారం యూఎస్‌లోకి దిగుమతి అయ్యే భారత ఉత్పత్తులపై అదనపు 25 శాతం అడ్ వాలోరెమ్ (వస్తువు విలువ ఆధారంగా) సుంకం విధిస్తారు. ఈ సుంకం ఆగస్టు 26, 2025 (ఆర్డర్ జారీ తర్వాత 21 రోజులు) రాత్రి 12:01 గంటల నుంచి అమలులోకి వస్తుంది.ఆగస్టు 26, 2025 రాత్రి 12:01 గంటల కంటే ముందు ఓడలో లోడ్ చేసి యూఎస్‌కు రవాణా అవుతున్న వస్తువులకు ఈ సుంకం వర్తించదు. సెప్టెంబర్ 17, 2025 రాత్రి 12:01 గంటల కంటే ముందు దిగుమతి కోసం లేదా గిడ్డంగుల నుంచి వినియోగం కోసం తరలించిన వస్తువులకు కూడా మినహాయింపు ఉంటుంది.భారతదేశం 2024లో రష్యా నుంచి 70 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంది. ప్రపంచంలోనే అత్యధికంగా రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాలలో రెండవ స్థానంలో భారత్ ఉంది. మొదటి స్థానంలో చైనా ఉంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత, భారతదేశం రష్యన్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది, 2023లో రోజుకు 1.8 మిలియన్ బ్యారెళ్లకు చేరుకుంది. ట్రంప్ భారతదేశం సుంకాలను "ప్రపంచంలోనే అత్యధికమైనవి"గా విమర్శిస్తున్నారు. తాజా సుంకాలతో ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, దుస్తులు, స్మార్ట్‌ఫోన్ తయారీ వంటి భారత ఎగుమతి రంగాలను ప్రభావితం చేయవచ్చు. యూఎస్‌కు భారత్ 12వ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు అమెరికాలో భారంగా మారనున్నాయి. ప్రత్యామ్నాయం లేకపోతే అమెరికన్ ప్రజలు భారీ మొత్తాన్ని వెచ్చించాల్సి ఉంటుంది.

# అమెరికా చర్యలు అన్యాయం

అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, అన్యాయమని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. "అమెరికా చర్యలు అన్యాయమైనవి, అహేతుకమైనవి. దేశ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలనూ భారత్ తీసుకుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.రష్యా నుంచి చమురు దిగుమతులపై తమ వైఖరిని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశామని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. "140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగానే మా దిగుమతులు ఉంటాయి. అనేక ఇతర దేశాలు కూడా వారి జాతీయ ప్రయోజనాల కోసం ఇదే పనిచేస్తున్నప్పుడు, భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకరం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై చర్యల నేపథ్యంలో రష్యాపై విధించిన ఆంక్షలను మరింత బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ తన ఉత్తర్వులో పేర్కొన్నారు. భారత్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడం తమ జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుపై సంతకం చేసిన 21 రోజుల తర్వాత అమెరికాలోకి ప్రవేశించే అన్ని అర్హత కలిగిన భారతీయ వస్తువులపై ఈ కొత్త 25 శాతం సుంకం వర్తిస్తుంది. అయితే, గడువుకు ముందే రవాణాలో ఉండి, సెప్టెంబర్ 17 లోపు క్లియరెన్స్ పొందిన సరుకులకు మినహాయింపు ఉంటుందని ఉత్తర్వులో తెలిపారు.

## జన్ ధన్ ఖాతాదారులకు

# ఆర్‌బీఐ కీలక ప్రకటన

ఖాతాదారుల సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీ స్థాయిలోనే ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులను ఆదేశించింది. జూలై 1న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుంది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం తెలిపారు. నిబంధనల ప్రకారం, యాంటీ-మనీ లాండరింగ్ ప్రోటోకాల్స్‌లో భాగంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కస్టమర్ వివరాలను ధృవీకరించుకోవడం తప్పనిసరి అని ఆయన వివరించారు. ఈ ఏడాది పెద్ద సంఖ్యలో జన్ ధన్ ఖాతాలకు కేవైసీ అప్‌డేషన్ గడువు ముగియనుందని, గడువులోగా రీ-కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై లావాదేవీల పరిమితులు విధించడం లేదా తాత్కాలికంగా సస్పెండ్ చేసే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా సుమారు లక్ష గ్రామ పంచాయతీలలో బ్యాంకులు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ క్యాంపులలో రీ-కేవైసీ సేవలతో పాటు, కొత్త బ్యాంక్ ఖాతాలు తెరవడం, సూక్ష్మ బీమా, పెన్షన్ పథకాలలో చేరడం, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి సేవలను కూడా అందిస్తున్నాయి. 2014లో ప్రారంభమైన జన్ ధన్ యోజన ద్వారా ఇప్పటివరకు 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచారని, దీనివల్ల కోట్లాది మంది పౌరులు బ్యాంకింగ్ వ్యవస్థలోకి అడుగుపెట్టారని ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకం పదో వార్షికోత్సవం సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందాలన్నా, బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకూడదన్నా జన్ ధన్ ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సెప్టెంబర్ 30లోగా తమ రీ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## రాష్ట్రపతి ఆమోదం లభించేవరకూ

# పోరాటం

రిజర్వేషన్ల కోసం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని వివరించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్త కులగణన అవసరమని వచ్చిన డిమాండ్‌ను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో చరిత్రాత్మకంగా కులగణనను విజయవంతంగా నిర్వహించామని, దాని ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించినట్లు తెలిపారు. ఈ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని, దీనిని త్వరగా ఆమోదించాలని కోరుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతిపత్రం సమర్పించేందుకు అపాయింట్‌మెంట్ కోరామని, అయితే ఇప్పటివరకు అపాయింట్‌మెంట్ లభించలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి కార్యాలయంపై ఒత్తిడి తెస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అసెంబ్లీలో ఈ బిల్లులకు మద్దతు ఇచ్చినప్పటికీ, కేంద్రంలో వాటిని అడ్డుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రపతి ఆమోదం లభించే వరకు బీసీ రిజర్వేషన్లు అమలు కావని, అందుకే తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30, 2025 లోపు నిర్వహించాలని ఆదేశించిందని ఈ బిల్లు ఆమోదం లేకుండా ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమని ఆయన తెలిపారు. బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇది ఒక్కటే కాదని, భవిష్యత్తులో మరిన్ని బలమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

బీసీ రిజర్వేషన్ బిల్లులను కేంద్రం ఆమోదించకపోతే, ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించే దిశగా దేశవ్యాప్త ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. బీసీ వర్గాల మనోభావాలను దెబ్బతీసే చర్యలను సహించబోమని, అవసరమైతే ప్రజల శక్తితో ఈ బిల్లులను ఆమోదింపజేస్తామని ఆయన ఉద్ఘాటించారు. కేంద్రం ఈ బిల్లులను వీలు చూసి అడ్డుకుంటుందనే అనుమానం ఉందని, రాష్ట్రంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ "జిత్నీ ఆబాదీ, ఉత్నా హిస్సేదారీ" (జనాభాకు తగినట్లు ప్రాతినిధ్యం) నినాదం నుండి ప్రేరణ పొందిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ కుల గణన నిర్వహించింది. ఈ గణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ బిల్లులను రూపొందించి, రాష్ట్ర శాసనసభలో ఆమోదించింది. ఈ బిల్లులు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉన్నాయి, ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇండియా బ్లాక్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, లెఫ్ట్ పార్టీలు, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) నాయకులు కూడా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ ఉద్యమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

# మోదీపై ధ్వజమెత్తిన రేవంత్ రెడ్డి

అటూ, ఇటూ కాని వాళ్లు కూడా నా గురించి మాట్లాడుతున్నారు. మోహన్ భగవత్ చెప్పినట్లు సెప్టెంబర్ 17న మోడి ప్రధాని పదవి నుండి దిగాలని డిమాండ్ చేశారు. 2029 ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ చేయలేని పనిని రాహుల్ గాంధీ చేసి చూపిస్తారు. మోడిని గద్దె నుండి దింపుతాం. ఇదే జంతర్ మంతర్ వేదికగా మా శపథం చేస్తున్నామన్నారు. 2029 ఎన్నికలో బిజెపికి 150 కంటే ఒక్క సీటు ఎక్కువగా రావని 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే, తెలంగాణ ప్రజల శక్తిని తక్కువగా అంచనా వేసే మోడీకి మా తడాఖా చూపిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ అప్పుడు దళితుల, గిరిజనుల విషయంలో ఒక దేవతగా నిలిచారని దేశంలో ఐటీ విప్లవం సృష్టించిన రాజీవ్ గాంధీ ఫలాలు నేడు చాలా మంది దేశ విదేశాల్లో అనుభవిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ మహత్తర ఆశయాలకు అడ్డు తగిలితే అడ్రస్ లేకుండా పోతారని హెచ్చరించారు. మోడికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లులను తక్షణమే ఆమోదించాలన్నారు.

# నెలాఖరులో చైనా పర్యటనకు మోదీ

సారి భారత ప్రధానమంత్రి బీజింగ్ యాత్రకు వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1, 2025 వరకు చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సమ్మిట్‌లో పాల్గొనేందుకు చైనా సందర్శించనున్నారు. ఇది 2020 జూన్‌లో గల్వాన్ లోయలో భారత, చైనా సైనికుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణ తర్వాత మొదటి పర్యటన. ఈ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, కనీసం నలుగురు చైనా సైనికులు మరణించారు, దీని తర్వాత భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మోదీ పర్యటన ఈ సందర్భన రెండు దేశాల మధ్య సంబంధాలలో మెరుగుదలకు సూచన అనుకోవచ్చు.2020 జూన్ 15న లడఖ్‌లోని గల్వాన్ లోయలో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్‌ఏసీ) వెంబడి భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ 45 సంవత్సరాలలో రెండు దేశాల మధ్య మొదటి తీవ్ర ఉద్రిక్త ఘటనగా నిలిచింది. ఈ ఘర్షణలో భారత్ 20 మంది సైనికులను కోల్పోగా, చైనా అధికారికంగా నలుగురు సైనికుల మరణాన్ని ధృవీకరించింది. ఈ సంఘటన ద్వైపాక్షిక సంబంధాలను చారిత్రక కనిష్ఠ స్థాయికి దిగజార్చింది, దీని ఫలితంగా భారత్ చైనా యాప్‌లపై నిషేధం, పెట్టుబడులపై కఠిన నియంత్రణలు, రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసుల రద్దు వంటి చర్యలు తీసుకుంది. ఈ ఘర్షణ తర్వాత, రెండు దేశాలు ఎల్‌ఏసీ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దఫాల సైనిక, దౌత్యపరమైన చర్చలు జరిపాయి. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సమ్మిట్‌లో ప్రధానమంత్రి మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య జరిగిన సంక్షిప్త సమావేశం ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడానికి అవకాశంగా మారిందది. ఈ సమావేశంలో, ఎల్‌ఏసీ వెంబడి మిగిలిన ఉద్రిక్తతలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రతినిధుల (ఎస్ఆర్) సంభాషణలను పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఎస్‌సీఓ సమ్మిట్, భారత్, చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాన్, ఇతర సభ్య దేశాల నాయకులను ఒక వేదికపై తీసుకొస్తుంది, ఇది ఉగ్రవాదం, వాణిజ్యం, కనెక్టివిటీ, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. మోదీ ఈ సమ్మిట్‌లో పాల్గొనడం ద్వారా, ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని, ముఖ్యంగా సరిహద్దు దాటిన ఉగ్రవాదంపై దృష్టి సారించనున్నారు. ఈ సమ్మిట్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, పాకిస్తాన్ ప్రధాని షెబాజ్ షరీఫ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి నాయకులతో మోదీ ఒకే వేదికను పంచుకోనున్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ జూలై 13-15, 2025లో చైనా సందర్శించి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌లతో సమావేశమై, ఎస్‌సీఓ సమ్మిట్‌కు మార్గం సుగమం చేశారు. జైశంకర్ ఈ సందర్శనలో, 2024 అక్టోబర్‌లో మోదీ-జీ సమావేశం తర్వాత ద్వైపాక్షిక సంబంధాలలో కనిపిస్తున్న మెరుగుదలను కొనసాగించాలని, కైలాస్ మానససరోవర యాత్ర పునఃప్రారంభం వంటి సానుకూల చర్యలను స్వాగతించారు.

# బీసీలకు బీజేపీ పంగనామం

మెప్పు కోసం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, అయితే అదే బీజేపీ ఎంపీలకు ఢిల్లీలో ఆ బిల్లులను ఆమోదింపజేసే బాధ్యత లేదా అని సీతక్క ప్రశ్నించారు. అసెంబ్లీలో మద్దతు ఇవ్వడం అనేది కేవలం గల్లీ రాజకీయాల కోసమేనని, వారికి బీసీల ఆత్మగౌరవం, హక్కులు పట్టవని ఆమె అన్నారు. ఓట్ల కోసం కులాల మధ్య, వర్గాల మధ్య విభజన చేయడం తప్ప, సామాజిక న్యాయం కోసం బీజేపీ ఎప్పుడూ పని చేయదని సీతక్క ఆరోపించారు.మోదీ పుట్టిన గుజరాత్‌లో, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా ముస్లింలు బీసీలుగా పరిగణింపబడుతున్నారని, ఇది కొత్త విషయం కాదని ఆమె స్పష్టం చేశారు. తరతరాలుగా వెనుకబడిన ముస్లింలను బీసీలుగా పరిగణిస్తున్నాం తప్ప, కొత్తగా ఏ ముస్లిం వర్గాన్ని చేర్చలేదు లేదా తీసివేయలేదని ఆమె అన్నారు. మోదీ పేరికే బీసీ అని, ఆయన డీఎన్‌ఏలో బీసీ వ్యతిరేక భావజాలం ఉందని సీతక్క విమర్శించారు. ఆయన పీఎంఓ లో బీసీలు, అట్టడుగు వర్గాలకు చెందిన అధికారులు లేరని ఆమె పేర్కొన్నారు. ఐఐటీ, ఐఐఎంలలో రిజర్వేషన్లు కావాలని అడిగినప్పుడు, క్వాలిటీ ఎడ్యుకేషన్‌కు రిజర్వేషన్ పనికి రాదని చెప్పారని ఆమె గుర్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో బీసీలకు కులవృత్తులపై కూడా ఆధారపడే పరిస్థితి లేదని సీతక్క తెలిపారు. అందుకే జనాభా, వెనుకబాటు ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. లేకపోతే బీజేపీని ఊర్లలోకి రాకుండా తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ఎంపీలు బీసీ బిల్లును పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని యుగ పురుషుడు అని అభివర్ణిస్తూ, బీసీలకు రిజర్వేషన్లు పెరగాలని ఆయన పాదయాత్ర చేశారని సీతక్క ప్రశంసించారు. బీసీల హక్కులు, ఆత్మగౌరవం బీజేపీకి పట్టవని ఆమె అన్నారు. గల్లీలో ధర్నాలు చేయడం కాకుండా, దమ్ముంటే ఢిల్లీలో ధర్నాలు చేయాలని బీజేపీ నాయకులకు సవాలు విసిరారు.

# ఢిల్లీలో కొత్త పరిపాలనా సౌధం

పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 'కర్తవ్య భవన్-03'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సమీకృత పరిపాలనా సముదాయం వల్ల ప్రభుత్వానికి ఏటా అద్దెల రూపంలో ఖర్చయ్యే రూ. 1,500 కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని స్పష్టం చేశారు.

### అద్దె భవనాలకు స్వస్తి.. పెరగనున్న సామర్థ్యం

ప్రస్తుతం ఢిల్లీలో పలు కీలక మంత్రిత్వ శాఖలు దశాబ్దాల క్రితం నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ వంటి పాత భవనాల్లో, మరికొన్ని అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "వివిధ కార్యాలయాలు చెల్లాచెదురుగా ఉండటంతో దాదాపు 8,000 నుంచి 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనుల నిమిత్తం రోజూ ప్రయాణించాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్ రద్దీకి, ఇంధన ఖర్చులకు కారణమవడమే కాకుండా, పని సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తోంది. కర్తవ్య భవన్ నిర్మాణంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది" అని ప్రధాని వివరించారు. ఈ కొత్త భవనం ప్రజానుకూలం, పర్యావరణ అనుకూలం అని ఆయన అభివర్ణించారు.

### ఒకేచోట ఏడు కీలక మంత్రిత్వ శాఖలు

కర్తవ్య పథ్‌లో నిర్మించిన ఈ భవనంతో పాలనలో వేగం, మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సుమారు 1.5 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో, రెండు బేస్‌మెంట్లు, ఏడు అంతస్తులతో (గ్రౌండ్ ం 6) ఈ భవనాన్ని నిర్మించారు. ఇందులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, సిబ్బంది-శిక్షణ, పెట్రోలియం-సహజ వాయువు, ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయాలు కొలువుదీరనున్నాయి.

### - అత్యాధునిక, పర్యావరణ హిత నిర్మాణం

కర్తవ్య భవన్ నిర్మాణంలో అత్యాధునిక టెక్నాలజీతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారు. సాధారణ భవనాలతో పోలిస్తే 30 శాతం తక్కువ విద్యుత్‌ను వినియోగించేలా డిజైన్ చేశారు. భవనం లోపల ఉష్ణోగ్రతను నియంత్రించి, బయటి శబ్దాలను తగ్గించేందుకు డబుల్ గ్లేజ్డ్ ఫ్యాసేడ్ విండోలను అమర్చారు.

ఆక్యుపెన్సీ సెన్సర్లతో కూడిన ఎల్‌ఈడీ లైటింగ్, విద్యుత్ ఆదా చేసే స్మార్ట్ లిఫ్టులు ఏర్పాటు చేశారు. భవనం పైకప్పుపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఏటా 5.34 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. జీరో డిశ్చార్జ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అనుసరిస్తున్నారు. వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగిస్తారు. నిర్మాణంలో కూడా రీసైకిల్ చేసిన వ్యర్థాలను వాడారు.ఐడీ కార్డు ఆధారిత ప్రవేశాలు, ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రానిక్ నిఘా, సెంట్రలైజ్డ్ కమాండ్ సిస్టమ్‌తో భద్రతను కట్టుదిట్టం చేశారు.

### ఇవి పాలనా దేవాలయాలు: ప్రధాని మోదీ

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఆగస్టు నెల విప్లవాల మాసమని అన్నారు. "గత కొన్నేళ్లుగా రాజధానిలో నిర్మించిన నూతన పార్లమెంట్ భవనం, భారత్ మండపం, జాతీయ యుద్ధ స్మారకం, యశోభూమి కన్వెన్షన్ సెంటర్ల సరసన ఇప్పుడు కర్తవ్య భవన్ కూడా చేరింది. ఇవి సాధారణ కట్టడాలు కావు, వికసిత భారత్ భవిష్యత్తును తీర్చిదిద్దే పాలనా దేవాలయాలు" అని ఆయన పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పాతకాలపు పనివిధానాలు సరిపోవని, అందుకే ఈ పరివర్తన అత్యవసరమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# రేవంత్ వెనుక ఆంధ్రా పెట్టుబడిదారులు

అవమానించకూడదు అది పాలసీ కాదు అని చెప్పానన్నారు. ప్రజల అభిప్రాయం మాత్రమే చెబుతున్నానని, అందులో తన వ్యాఖ్యలు లేవన్నారు. ప్రభుత్వ పెద్దలు భాష మార్చుకొని ప్రజల పక్షాన నిర్ణయాలు తీసుకుంటే మంచిదన్నారు. వీలైనంత తొందరగా మంత్రి పదవులను భర్తీ చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

### ప్రతిపక్షనేతగా కేసీఆర్ తప్పుకోవాలి..

'అధికారం పోయింది అన్న ఫ్రస్టేషన్లో టిఆర్ఎస్ పార్టీ ఉంది. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదాలో కొనసాగే అర్హత కేసీఆర్‌కు లేదు. కనుక కేసీఆర్ అసెంబ్లీ కైనా రావాలి లేదంటే ప్రతిపక్ష హోదా నాయకుడిగా వేరే నేతను నియమించాలి. తుమ్మిడి హట్టి వద్ద ఉన్న ప్రాజెక్టును మేడిగడ్డ వరకు తీసుకొచ్చి లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బీఆర్ఎస్ పార్టీ. అందుకే కెసిఆర్, బి ఆర్ ఎస్ నేతలు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత కోల్పోయారు. రాబోయే రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ ఉండదు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీయించింది కేసీఆర్. ఆంధ్ర పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. సమయం వచ్చినప్పుడు వాళ్ళ బండారం బయటపెడతా' అన్నారు.

### జాప్యం లేకుండా వారిని జైల్లో పెట్టాలి..

రాష్ట్ర సంపద లూటీ విషయంలో కానీ కాంట్రాక్టర్ల విషయంలో, భూముల, ఇసుక మాఫియా విషయంలో, మరే విషయంలోనైనా సరే తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు అన్యాయం ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతా అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఐదేళ్లు అధికారంలోనే ఉంటుందని దీమా వ్యక్తం చేశారు. ఎక్కడ తప్పు జరుగుతుంది అని చెప్పకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుంది కనుకే నేను చెప్తున్నా అన్నారు. కాళేశ్వరం తో పాటు మిగతా ప్రాజెక్టుల్లో కెసిఆర్ ఫ్యామిలీతో పాటు సీమాంధ్ర కాంట్రాక్టర్లు లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారు. కనుక విచారణల పేరుతో కాలయాపన చేయకుండా 10 ఏళ్లు అవినీతి చేసి దోచుకున్న వారిని వీలైనంత తొందరగా జైల్లో పెట్టాలని సూచించారు.ఇదివరకే ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ కేబినెట్ మంత్రులుగా ఉన్నారు. మరోవైపు ఇంటి నుంచి ఒకటే మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మొదట్నుంచీ చెబుతోంది. దాంతో రాజగోపాల్ రెడ్డికి పదవి ఇవ్వాలంటే సోదరుడు వెంకట్ రెడ్డి పదవి వదులుకోవాల్సి వస్తుంది. సామాజిక సమీకరణాలు చూసుకున్న రెడ్డి సామాజిక వర్గానికి మరో మంత్రి పదవి ఇచ్చే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు.

# పండగలా ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవం

తెలిపిందని వెల్లడించారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి 'స్త్రీ శక్తి' పేరుతో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని వివరించారు. మరోవైపు ఏపీలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా అరకు, భవానీ ద్వీపంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించినట్లు మంత్రి పార్థసారథి వివరించారు. ఏపీ బీడీసీఎల్ రూ.900 కోట్ల రుణాలు తీసుకునేందుకు ప్రభుత్వం హామీగా ఉండాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించినట్లు వెల్లడించారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్తానం (టీటీడీ)కి చెందిన 25 ఎకరాల భూమిని వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి వివరించారు. నాయీ బ్రాహ్మణులు, మత్స్యకారులకు గౌరవ వేతనం పెంచినట్లు తెలిపిన మంత్రి పార్థసారథి 40వేల సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంట్ ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని నిర్ణయించింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉచిత బస్సు పథకాన్ని మహిళలకు బహుమతిగా ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. రాఖీ పౌర్ణమి రోజున దీనిపై చంద్రబాబు ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గ సమావేశంలో జిల్లాల పునర్విభజనపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. జిల్లాల పునర్విభజనలో లోపాలు, సరిహద్దుల సమస్యలపై చర్చించినట్లు సమాచారం. వీటిని సరిదిద్దాలని నెలరోజుల్లో నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిసింది. ఏపీలో జనగణన ప్రారంభమయ్యేలోపు ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# సెప్టెంబర్ 1వ తేదీన ఏపీలో స్కిల్ పోర్టల్ ప్రారంభం

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

### యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం

దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్వాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

### సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

### గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్ లో మహిళలు పనిచేయడం చూశాను.

ఓ మహిళ నా వద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా తాను కియా యాన్సిలరీ యూనిట్స్ లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సీఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్ తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

## కేసీఆర్ చెప్పినట్టుగానే

# జాగృతి ముందుకెళ్లింది

తెలంగాణ సమయంలో కేసీఆర్ చెప్పినట్టుగా జాగృతి ముందుకెళ్లిందని తెలిపారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించామని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో జాగృతి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధర్నాపై విమర్శలు గుప్పించారు. ఈ ధర్నా వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్రపతి అపాయింట్ మెంట్ తీసుకుని అఖిలపక్షాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అన్ని పార్టీల నేతలకు ప్రభుత్వం లేఖలు రాయాలని చెప్పారు. ఈ నెల 15లోపు జాగృతి నూతన కమిటీల ఏర్పాటు ఉంటుందని కవిత తెలిపారు. జాగృతిలోకి వచ్చేందుకు ఎంతో మంది రెడీగా ఉన్నారని తమకు అన్ని వర్గాల మద్దతు ఉందని చెప్పారు.

# జర్నలిస్టులకు న్యాయం జరగాలి

- తక్షణమే కొత్త అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- మీడియా అవసరాల పై ప్రభుత్వం అప్రమత్తం కావాలి
- జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా టి.జె.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు డి.ఎల్.యన్. చారి విజ్ఞప్తి



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా, రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇప్పటికీ మంజూరు కాకపోవడం దురదృష్టకరమని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం (టి.జె.ఎస్.ఎస్) జిల్లా అధ్యక్షుడు డి.ఎల్.యన్. చారి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన "జర్నలిస్టుల కోర్కెల దినం" సందర్భంగా నిజామాబాద్ సుభాష్ నగర్ లోని జనవికాస్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డి. ఎల్. యన్. చారి శ్రీపాద మాట్లాడుతూ, "ప్రభుత్వం మూడునెలలకు ఒకసారి అక్రిడేషన్ లను పొడిగిస్తూ కాలయాపన చేస్తోంది. ఇది సరికాదు. కొత్త అక్రిడేషన్ కార్డులు తక్షణమే జారీ చేయాలి," అని స్పష్టం చేశారు.

### అక్రిడేషన్ ఆలస్యం %-% హక్కుల బహిష్కరణ

"గత ప్రభుత్వ పాలనలో అనేక పాత్రికేయులు అక్రిడేషన్ లేక చితికిపోయారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశలు కలిగినా, ఇప్పటికీ అవి నెరవేరలేదు. ముఖ్యంగా హెల్త్ కార్డుల కోసం అక్రిడేషన్ అవసరమవుతుంది. మరి ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోంది?" అని ప్రశ్నించారు.ఇళ్ల స్థలాల విషయంలో కూడా గత ప్రభుత్వాల లాగే, ప్రభుత్వం తక్షణమే ఇళ్ల స్థలాలను కేటాయించి, నిర్మాణానికి ఆర్థికంగా కూడా చేయూత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### జర్నలిస్టుల సంక్షేమంపై 10 ప్రధాన డిమాండ్లు:

కొత్త అక్రిడేషన్ కార్డుల తక్షణ జారీ
హెల్త్ కార్డులకు తగిన ప్రాధాన్యత రూ. 50 లక్షల ఆరోగ్య బీమా
యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పథకం పునరుద్ధరణ
యాంటీ అటాక్ కమిటీలు ఏర్పాటు
50 ఏళ్లు నిండిన జర్నలిస్టులకు పెన్షన్
జర్నలిస్టుల పిల్లలకు 100% స్కూల్ ఫీజు మాఫీ
వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా
జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం
అక్రిడేషన్ కమిటీల్లో అన్ని యూనియన్లకు ప్రాధాన్యత
RNI కలిగిన అన్ని పత్రికలకు అక్రిడేషన్ లు, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రభుత్వమే ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి:"ప్రతి జర్నలిస్టు ప్రజలకు ప్రభుత్వానికీ వారధిగా వ్యవహరిస్తున్నాడు. అలాంటి వారిని ప్రభుత్వం గౌరవించాలి. మద్దతుగా నిలవాలి. ఇళ్ల స్థలాలు మాత్రమే కాదు, నిర్మాణానికి కూడా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలి," అని డి.ఎల్.యన్. చారి అన్నారు.

### ప్రభుత్వ ప్రకటనల్లో సమానత్వం అవసరం

ప్రభుత్వ ప్రకటనలు కొందరికి మాత్రమే ఇవ్వడం తగదు. అన్ని పత్రికలకూ సమాన అవకాశాలు ఉండాలని, అది ప్రజాస్వామ్యానికి భద్రతనిచ్చే మార్గమని వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో సంఘ సలహాదారులు శేఖరగౌడ్, ప్రధాన కార్యదర్శి సురేష్, ట్రెజరర్ తమ్మలి పాండు, సీనియర్ జర్నలిస్టులు రవి, సందీప్, శేఖర్, రవిరెడ్డి, చేతన్, రాజేశ్వర్, శివ తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం జర్నలిస్టుల సమస్యలు ఆధునిక ప్రజాస్వామ్యంలో సమాచార సామర్థ్యం పెరుగుతున్న తరుణంలో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోరుతున్న పాత్రికేయులు తమ హక్కులు, ప్రాధాన్యతలు కోల్పోతున్న స్థితి, ప్రజాస్వామ్య పటిష్టతను ప్రశ్నిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కాకుండా, నిస్పాక్షికంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# "36"సర్వే,"4"దశాబ్దాల భూ వివాదానికి తెర పడేనా.?

**సర్వే నెంబర్ "36"లో గెట్ల పంచాయతీ,నాలుగున్నర దశాబ్దాల స్థల వివాదం కొలిక్కి వచ్చేనా.?**
**ప్రాగ హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీకి సర్వే నెంబర్ 36 లో**
**19:10 స్థలం, ఐదెకరాల భూమి ఫిఫ్త్ పార్టీకి బదలాయింపు**
**ఉన్నత న్యాయస్థానంలో పలు కేసులు పెండింగ్లో ఉన్నట్లు సయ్యద్ అజాం అలీ**
**హైకోర్టు ఆదేశాలతో "రీ సర్వే చేసిన బాలానగర్ సర్వేయర్ అనితా**
**ఇరు వర్గాల మధ్య సర్వేలో భారీ బందోబస్తు నిర్వహించిన బోయిన్ పల్లి పోలీసులు**
**ఏసిపి, సిఐ, ఎస్సైలు, సిబ్బంది సర్వే పంచనామాలో పాల్గొన్నారు**
**"2"వర్గాలకు న్యాయం జరిగేనా.? మొదటికి వచ్చేనా.?**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లాలో జాగల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.అలాగే బహిరంగ మార్కెట్లో ఎకర భూమి కోట్లల్లో పలకడం, మరి కొన్ని స్థలాలు కోర్టు వివాదాల్లో ఉండడం వల్ల నిత్యం గొడవలకు కేంద్ర బిందువు అవుతున్నాయి.ఈ నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న ఆర్ ఆర్ నగర్ ప్రాంతంలో సర్వే నెంబర్ 36 లో సుమారు 33:38 గుంటల స్థలం ఉంది.ఇక్కడే అసలు విషయం మొదలైంది.ఈ సర్వే నెంబర్ 36 లో నాలుగు భాగాలుగా ఉన్నట్లు,అందులో ఓ భాగస్థుడు సయ్యద్ అజాం అలీ వివరాల ప్రకారం సర్వే నెంబర్ 36 లో 33:38 గుంటల స్థలం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.దానిలోకొంత భాగం "38"గుంటల స్థలం స్మశానానికి గురైనట్లు ఆయన తెలిపారు.మిగితాదిముత్యాలు అండ్ వారసులకు చెందిన 5 ఎకారల:20 గుంటల స్థలం ఆ కుటుంబానికి చెందింది.అలాగే సయ్యద్ అజాం అలీ కుటుంబీకులకు 4 ఎకరాల 12 గుంటల స్థలం వారి ఆధీనంలో ఉంది.మిగితాది ప్రాగ హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీకి 19 ఎకరాల 10 గుంటల స్థలం ఉన్నదన్నారు సయ్యద్.అదిగాక ప్రాగ హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీ వారు గతంలో 5 ఎకారల స్థంల ఫిఫ్త్ పార్టీకి బదలాయింపు చేశారని,అలాగే ఓఎస్ 435/1989.అన్డీవైడేడ్ ప్రాపర్టీ డిగ్రీ 4 ఎకరాల 12 గుంటల స్థలం ఉన్నట్లు,అలాగే ఆ డిగ్రీని కోర్టులో ఛాలేంజ్ చేశారని ఆయన విలేకరులతో పంచుకున్నారు.మరో విషయం ఏమిటంటే కేసు నెంబర్: ఏఎస్ 25/2015.ఏఎస్ 32/2023.ఏఎస్ 2486/1993.ఈ కేసులు మొత్తం కోర్టులో పెండింగ్లో ఉన్నట్లు ఆయన తెలిపారు.అనుమతుల కోసం మున్సిపల్ అధికారులను సంప్రదిస్తే వారి ఫైల్ నిరాకరించారన్నారు.అధికారులకు అండర్ టేకింగ్ ద్వారా అనుమతులు పొందుదాం అనుకుంటే అది కూడా విత్ డ్రా చేసుకున్నారు (40184/2015) సొసైటీ.మరో విషయం ఏమిటంటే ప్రాగ హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీ జూన్ మాసంలో విత్ డ్రా చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.దస్థవేజులుకూడా కూకుట్పల్లి కోర్టులో పెండింగ్లో ఉన్నాయని సయ్యద్ అజాం అలీ తెలిపారు.మరిన్ని కేసులు ఉన్నత న్యాయస్థానంలో కూడా పెండింగ్లో ఉన్నాయి.ఇలా చెప్పుకుంటు పోతే చాంతాడంత లిస్టు ఉందన్నారు.మా వయస్సు కూడా కరిగి పోతుంది కానీ రెవెన్యూ అధికారులు మాత్రం సమస్యలను పరిష్కరించకుండా,వారి అలసత్వం కారణంగా పేదరికంలో మగ్గుతున్నామనిఆవేదన వ్యక్తంచేశారు.ప్రేమ్ కుమార్ వివరణ: సర్వే నోటిస్ 23/5/2025.కానీ5/6/25 నా ప్రాగ హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీ సభ్యులు సర్వే చేయించుకున్న విషయం తెలిసిందే.అయితే జూన్ మాసంలో ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీ వివాదం కొత్త మలుపు తిరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు నిన్న ప్రాగ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ రెవెన్యూ,పోలీసు అధికారుల సహకారంతో సర్వే నెంబర్ 36లో ఉన్న 33ఎకరాల 38 గుంటల స్థలం సర్వే చేపట్టారు.బాలనగర్ మండలం అధికారులు సర్వేకు సంబంధించిన సమాచారం ముత్యాల ప్రేమ్ కుమార్ కు తెలిపారు.నోటీసులు వచ్చిన అనంతరం ఈనెల 5వ తేదీన రెవెన్యూ అధికారులు భూమిని కొలిచేందుకు వచ్చిన నేపథ్యంలో నోటీసులు అందిన తాము కూడా సర్వేలో పాల్గొనేందుకు వెళు తున్న క్రమంలో ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు,సొసైటీలో ఉండే వాచ్ మెన్ సత్యనారాయణ అసభ్య పదజాలంతో దూషిస్తూ తమపై దాడికి యత్నించిన విషయం విదితమే!1923 రెవెన్యూ చట్టం ప్రకారం ఆ భూమికి అనుకుని నలువైపులా ఉన్న భూ యజమానులకు నోటీసులు జారీ చేసి వాళ్లు కూడా సర్వే పంచనామాలో పాల్గొనాలని రెవెన్యూ చట్టంలో పొందుపరిచినప్పటికి అధికారుల నిర్లక్ష్యం వల్లనే మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు.అలాగే సర్వే నెంబర్ 36 విషయం పై ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.నిన్న బుధవారం ఉదయం 11:20 నిమిషాలకు మొదలైన సర్వే. మూడు తరాలకు చెందిన తమ కుటుంబాలు ఇదే భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించారని భూ యాజమాన్య హక్కు తమకే ఉందని ప్రేమ్ కుమార్ చెప్పారు.సర్వేనెంబర్ 36లో దాదాపు 33 ఎకరాల 38 గుంటల భూమి వివాదంలోనే కొనసాగుతున్నట్లు వెల్లడించారు.33 ఎకరాల భూమి గత నలఫ్పై రెండు సంవత్సరాలుగా వివాదంలోనే ఉన్నది,వివాదంలో ఉన్న భూమి ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ 1984లో 19ఎకరాల 10 గుంటలు కొనుగోలు చేసినట్లు వాళ్ళు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ప్రేమ్ కుమార్ తెలిపారు.మొదటి నుండి వివాదంలో ఉన్న 33 ఎకరాల భూమి విషయంలో ప్రాగా ఆఫీసర్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు రాద్ధాంతం చేయకుండా సహకరించాలని ఆయన కోరారు.మా భూమి అనుకొని ఉన్న వారిది టైటిల్ ఓకే కానీ స్కేచ్ సరిగ్గా లేకపోవడంతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు ముత్యాల కుటుంబం.వారికి చెందిన భూమి 5ఎకరాల 20 గుంటల స్థలాన్ని హద్దులు చూపించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రేమ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం పై పూర్తి నమ్మకం ఉంది.రెవిన్యూ అధికారులు కూడా నిజాయితీ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత వారి పై ఉందన్నారు. అరుణ్ రెడ్డి విద్యార్థి సంఘం నేత: సర్వే నెంబర్ 36 లో ఇక బడాబాబుల ఆగడాలు నడవనివ్వం, స్థానికుల పట్ల కాంగ్రెస్ పార్టీ అండగా ఉండడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాగన్నాగారి అరుణ్ రెడ్డి తెలిపారు.అలాగే ఆయనవిలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల క్రితం ఎండ్ల బాట ఉండేదని, దాన్ని కొంతమంది మూసివేయడంతో స్థానికంగా ఉన్న కొన్ని కుటుంబాలు ఎన్ హెచ్: 44 రహదారిని ఆనుకొని నిర్మానుష్య ప్రాంతం నుంచి మహిళలు రాకపోకలు సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేస్తానంటే కాంగ్రెస్ పార్టీ, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా తరపున ఉరుకునే ప్రసక్తే లేదన్నారు.సర్వే నెంబర్ 36 లో 5 ఎకారల 20 గుంటలు, 4 ఎకరాల 12 గుంటల స్థలం కల్గిన వారికి దారిలేదన్నారు. వంద గజాల స్థలానికి దారి లేకపోతే మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తారు.

ఇక్కడేమో ఎకరాల కొద్దీ భూమి ఉన్న వారికి నడిచే దారినే మూసెశారంటే సమస్య ఎంత జఠిలంగా మారిందో అర్థం చేసుకోవాలి రెవెన్యూ, పోలీస్ అధికారులని విజ్ఞప్తి చేశారు.ఈ రహదారి పై త్వరలో జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు బాగన్నాగారి అరుణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బేగంపేట డివిజన్ ఏసిపి పి.గోపాల కృష్ణ, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, ఎస్సైలు శివ శంకర్,గణేష్, ఏఎస్సైలు, సిబ్బంది, బాలానగర్ మండలం సర్వేయర్ అనితా,ఆర్ఐ నాగమణి, చెయిన్ మ్యాన్ సంతోష్, ముత్యాల కుటుంబ సభ్యులు, ప్రాగ హౌసింగ్ కో-అపరేటివ్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అది బీసీ సభ కాదు.. గాంధీ కుటుంబ భజన సభ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ సభపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అది బీసీల ప్రయోజనాల కోసం పెట్టిన సభలా కాకుండా, గాంధీ కుటుంబాన్ని పొగడటానికే పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో అంతర్గత రాజకీయ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు, అధిష్ఠానం అనుగ్రహం పొందడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 31 నిమిషాల ప్రసంగంలో దాదాపు సగం సమయం కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ప్రశంసించడానికే కేటాయించారు. దీన్ని బట్టే ఈ సభ అసలు ఉద్దేశం ఏమిటో అర్థమవుతోంది" అని అన్నారు. బీసీల సాధికారతపై కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీసీ సమాజం గ్రహించిందని, అందుకే ఇలాంటి నాటకాలకు తెరలేపారని విమర్శించారు.తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ హామీని నిలబెట్టుకోకుండా, చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బీజేపీపై నిందలు వేసి తప్పించుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మత ప్రాతిపదికన, ముఖ్యంగా ముస్లింలను కలుపుకొని ఇచ్చే బీసీ రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోదని ఆయన తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందనే భయంతోనే, రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పగటి కలలు కంటోందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సుస్థిర పాలన కొనసాగుతోందని అన్నారు. రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారం గురించి ఆలోచించడం మానేయాలని ఆయన సూచించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

### -కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ (ప్రశ్నన్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి శంకు స్థాపన చేశారు.16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు గత నెల ఆయనను సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించి నందుకు గాను బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మొహమ్మద్ షకిల్, బొమ్రాజ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## "రాఖీతో బంధం బలం"బ్రహ్మ కుమారి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక "రాఖీ పండుగ".ఆడ పిల్లలను కన్న తల్లిదండ్రులే కాదు, నేనున్నాను అంటే కంటికి రెప్పలా చూసుకునేవాడు సొదరుడు. నిన్న బోయిన్ పల్లి డివిజన్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ కార్యాలయంలో "ఓం శాంతి బ్రహ్మ కుమారి మెడిటేషన్ కేంద్రం వారి ఆధ్వర్యంలో కుమారి ఉమా అన్నయ్య అంటూ ప్రేమతో ముద్దం మణికట్టుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ ఈనెల 9న రాఖీ పండుగ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో కనుల పండుగగా జరుపుకుంటారు స్థానిక ప్రజలు.ఈ కార్యక్రమంలో బుర్రి యాదగిరి, చందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి

సిరిసిల్ల, : విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను, చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతి గదులు, స్టాఫ్ రూమ్, కెమిస్ట్రీ, జువాలజీ, మైక్రోబాయాలజీ ల్యాబ్ లను ఫ్యాషన్ డిజైనింగ్ ఫోటోగ్రఫీ స్టూడియోలను పరిశీలించారు.

### తిమ్మపుర్ అంగన్వాడి కేంద్రాల్లో

## తల్లిపాల వారోత్సవాలు

కోరుట్ల, : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మపుర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్లు, ఆంగన్వాడీ నర్సులు తల్లిపాలపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణీగా ఉన్నప్పుడే తల్లిపాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు.

## సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయాలి

వైరా, : ఈ నెల 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిమెట్ల రజిత పిలుపునిచ్చారు. బుధవారం వైరా పట్టణంలోని సుందరయ్య నగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులను నిరసిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పీ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు.

## అధికారులు మొద్దు నిద్ర వీడకుంటే పోరాటమే.!

సత్తుపల్లి, : సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో జన్యు లోపంతో కాపు కాయని పామాయిల్ తోటలను ఆయిల్ ఫెడ్ రైతుల సంఘం రాష్ట్ర నేతలు కొక్కెరపాటి పుల్లయ్య, బొంతు రాంబాబు, తుంబూరు మహేశ్వరరెడ్డిలు బుధవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ 14 ఎకరాల తోటను పరిశీలించామని పట్టుమని పది మొక్కలకు కాపు లేదని ఆయిల్ ఫెడ్ అధికారులు మొద్దు నిద్ర వీడి రైతులకు న్యాయం చేయాలని లేకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం

**- ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



గొల్లపూడి(ప్రశ్న న్యూస్) అనారోగ్య బాధితులకు శస్త్రచికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికసాయం మంజూరైంది. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే వారి కార్యాలయంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు ఈ సాయాన్ని అందజేశారు. మైలవరం మండలంలోని పుల్లూరు శివారు దాసూళ్లపాలెం చెందిన వి.సాయికుమార్ కి రూ.2 లక్షలు ఎల్.ఓ.సి రూపంలో, విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడికి చెందిన వానర్చి యేసయ్య కి రూ.61,500లు, ఆలపాటి రాధాకృష్ణమూర్తి కి రూ.1లక్ష, చెక్కు రూపంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం అందజేశారు. వారు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# 160 గిగావాట్ల లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ పాలసీని అమలు: మంత్రి గొట్టిపాటి రవి

**160 గిగావాట్ల లక్ష్యంగా ఏపీ గ్రీన్ ఎనర్జీ పాలసీ**

**2029 నాటికి పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు పూర్తి**

**ఏపీఎస్ఎస్డీసీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ**

**రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉపాధి**

**గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ లో మంత్రి గొట్టిపాటి**




విజయవాడ(ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి 160 గిగావాట్ల లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ పాలసీని అమలు చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. బుధవారం నాడు విజయవాడలోని ఓ హెూటల్లో ఏపీఎస్ఎస్డీసీ స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ లో ఆయన ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుత్పాదక విద్యుత్ కు ప్రాధాన్యత ఇస్తూ గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చింది. గత ప్రభుత్వ పాలనలో పెట్టుబడిదారుల నమ్మకం కోల్పోయినా, సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ వల్ల ఇప్పుడు మళ్లీ ఆత్మవిశ్వాసం ఏర్పడింది, అన్నారు. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు అనుకూలమైన వాతావరణం కలిగినదిగా పేర్కొన్నారు. ఇప్పటివరకు అనేక కంపెనీలతో ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని, అవన్నీ త్వరలో కార్యరూపం దాల్చనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టులన్నీ 2029 నాటికి పూర్తయ్యి వినియోగంలోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల అమలుకు అవసరమైన నైపుణ్యం కోసం ఏపీఎస్ఎస్డీసీ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పటికే ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్ కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు కాబోయే 500 సీబీజీ ప్లాంట్ల ద్వారా 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రైతులకు అదనపు ఆదాయం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లభించి వలసలు తగ్గే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు.

# గల్లీ టూ ఢిల్లీ బిసి రిజర్వేషన్ల లొల్లీ

**ఎమ్మెల్యే శ్రీ గణేష్**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల లొల్లీ ఢీల్లికి చేరింది.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న జంతర్ మంతర్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి,క్యాబేనట్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఈ నెల 5,6,7 వరకు ఢీల్లీలో 42 శాతం బిసి రిజర్వేషన్ల పై గళం వినిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ.నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల



మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్,శేఖర్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో ఎండోమెంట్ భూమి స్వాహా


**సీతాఫలమండి డివిజన్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు**

**టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారు**

**హైదరాబాద్ నడి ఒడ్డులో దేవదాయ శాఖ భూమిలో నిర్మాణం చేపడుతున్న అధికారులు కన్నెత్తి చూడరా.?**

**స్థానికులు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరా.?**

**రాజకీయ నాయకుల అండదండలే టౌన్ ప్లానింగ్ అధికారులకు శ్రీరామరక్షణ**



Thanking you sir,

Yours faithfully,
(P.SHIVA SHANKAR)
Cell:9908898739



**సికింద్రాబాద్** ( ప్రశ్న న్యూస్) సీతాఫలమండి డివిజన్ లో దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నకిలీ పత్రాలు ఇస్తే మనమతులు ఇస్తారా వాటిని పూర్తిస్థాయిలో రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారుల తో పరిశీలించి అనుమతులు ఇవ్వరా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులకు లంచాలు ఇస్తే నకిలీ పేపర్లు ఇస్తే అనుమతులు ఇవ్వడం సర్వసాధారంగా మారిందని హైదరాబాద్ నడి ఒడ్డులో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రధాన రహదారిపై ఉన్న మైసమ్మ దేవాలయం సంబంధించిన దేవాదాయ శాఖ భూమి సర్వే నంబర్ 29 లో నకిలీ పత్రాలు సమర్పించి అక్రమ మార్గంలో అనుమతులు పొందారని ఇందులో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా ఉన్న వృద్ధులు ఇది కచ్చితంగా ప్రభుత్వ స్థలమేనని దీనిపై పూర్తిస్థాయిలో రెవిన్యూ దేవాదాయ శాఖ మున్సిపల్ శాఖ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి అక్రమంగా అనుమతులు పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నాను. రాజకీయ నాయకుల అండదండలతో మున్సిపల్ శాఖ అధికారులకు కావలసినది అందినచో నిర్మాణాల వైపు చూడడం లేదని, రాజకీయ నాయకుల కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు నడుచుకుంటున్నారని ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ తమ జేబులని నింపుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ,మున్సిపల్ శాఖ అధికారులు తక్షణమే ఈ నిర్మాణం పై విచారణ చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారుల పై నిర్మాణం చేపట్టే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ భూములను రక్షించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం

**పట్ట పగలు నడి రోడ్డుపై హత్య**

**ముషీరాబాద్ నుండి ఎల్లమ్మబండ కు పిలిపించి హత్య**

**హత్య కు గురైన వ్యక్తి, హత్య చేసిన వ్యక్తి ఇద్దపై రౌడీ షీట్లు**

**చాకచక్యంగా వ్యవహరించి కేసును త్వరిత గతిన ఛేదించిన పోలీసులకు బాలానగర్ డిసీపి అభినందనలు.**





కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఎల్లమ్మ బండ లో పట్టపగలు నడిరోడ్డు పై విచక్షణ రహితంగా జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు.బుధవారం జాగతదిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో బాలానగర్ ఏ సీ పి నరేష్ రెడ్డి వివరించిన వివరాల ప్రకారం ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన సయీద్ ఫజల్ (48), సయీద్ జహంగీర్ (23), షేక్ కరీం (23)తో పాటు బోరాబండ ఏరియాలో నివసించే షేక్ అమీర్ (23)లు గత ఐదు సంవత్సరాల క్రిందట ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన మహబూబ్ (40) ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన సయీద్ ఫజల్, అతని సోదరుడి వద్ద పదకొండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న అప్పును ఎన్ని సార్లు తిరిగి ఇవ్వాలని అడిగిన, మహబూబ్ తిరిగి ఇవ్వకపోగా అడిగిన వారినే బెదిరిస్తుండడంతో అతన్ని చంపాలని పథకం రచించి, ఏదైనా విషయం ఉంటే మాట్లాడుకుందామని ఎల్లమ్మబండ, గుడ్ విల్ హెూటల్ కూడలి వద్ద మహబూబును పిలుపించుకున్నారు.పక్కనే ఉన్న ఈద్గా గ్రౌండ్ లో కొద్దిసేపు వాగ్వదం జరిగింది.అయిన ఇరువురి మధ్య రాజీ కుదరలేదు.దింతో ఎవరికి వారు అక్కడి నుండి వెళ్లిపోయారు, మహబూబ్ అతని తో పాటు వచ్చిన ఇద్దరు స్నేహితులతో కలిసి గుడ్ విల్ హెూటల్ వద్ద నిల్చున్న సమయంలో ఫజల్ ముగ్గురు వ్యక్తులతో ఆటో లో వచ్చి కత్తులతో మహబూబ్ తలపై విచక్షణా రహితంగా మెడ, కడుపు భాగంలో పొడిచి హత్య చేశారు. మృతిడి వెంట ఉన్న ఇద్దరు యువకులు భయంతో ఘటన స్థలం నుండి పారిపోయారు. తదనంతరం హెూటల్ యజమాని ఫిర్యాదు మేరకు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి. సీసీ టీవీ ఫ్యూటేజును పరిశీలిస్తున్న సమయం లో నిందితులు నింధితులు జగద్గిరిగుట్టలోని ఆర్ఆర్ఆర్ వైన్స్ వద్ద ఉన్నారని సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, మూడు కత్తులు, ఒక బజాజ్ ప్యాసింజర్ ఆటోను సీజ్ చేశారు.మహబూబ్ పై ఇప్పటి వరకు పలు పోలీస్ స్టేషన్ల 12 వివిధ కేసులు ఉన్నాయని, అందులో ఒక హత్య కేసు ఉందని తెలిపారు.చాకచక్యం గా వ్యవహరించి కేసును కేసును త్వరితగతిన ఛేదించడంలో కృషి చేసిన జగద్గిరిగుట్ట సిఐ కే.నర్సింహ, డిఐ నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఎస్ఓటి టీంను బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ అభినందించారని ఏసీపీ తెలిపారు.

# ఎమ్మెల్యే శ్రీ గణేష్ పుట్టిన రోజు వేడుకల్లో తనయుడు ముకుల్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ గణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్. తండ్రి జన్మదిన సందర్భంగా నిన్న బుధవారం ముకుల్ మారెడ్ పల్లిలో ఉన్న రెండు పడకల గదుల ఆవరణలో ప్రజల మధ్య ఎమ్మెల్యే శ్రీ గణేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అలాగే నియోజకవర్గంలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ నిన్న ఢిల్లీలో టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొంటున్నందున నియోజకవర్గంలో అభిమానులకు, కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండుగగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

పలు చోట్ల ఎమ్మెల్యే తనయుడు, శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు.స్థానికంగా అన్ని దేవాలయాల్లో, చర్చిల్లో, మజీద్ లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేరిట పూజలు, ప్రార్థనలు నిర్వహించి వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గంలో పలు చోట్ల అన్నదానాలు, హాస్పిటల్స్ లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ కూడా చేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తనయుడు, శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పట్ల ఇంత ప్రేమానురాగాలు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ద్వారా పేదలకు దగ్గరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్ తనయుడు ముకుల్. కడుపు నిండా భోజనం పెట్టినందుకు నీతో పాటు నీ కుటుంబం సంతోషంగా ఉండాలని ఓ వృద్దుడు దీవించాడు.

# బీమాతో ధీమాగా ఉండండి

**-ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్లు**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) ప్రతి ఒక్కరూ బీమా పొంది కుటుంబాలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన బీమాపై ప్రజలకు కొల్చారం, పోతన్ శెట్టిపల్లి కెనరా బ్యాంక్ బ్యాంక్ మేనేజర్లు బుధవారం అవగాహన కల్పించారు.భీమా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 18 సంవత్సరాల నిండిన వ్యక్తుల నమోదు చేసుకోవచ్చు జీవన్ జ్యోతి బీమాలో సంవత్సరానికి రూ.436 చొప్పున 50 సంవత్సరాల లోపు చెల్లిస్తే 2 లక్షల బీమా వస్తుందని, సురక్ష బీమా సంవత్సరానికి రూ.20 చొప్పున చెల్లిస్తే 70 సంవత్సరాల వరకు యాక్సిడెంటల్ గా మరణిస్తే రూ.2 లక్షల బీమా వర్తిస్తుందని బ్యాంక్ మేనేజర్లు శ్రావణ్ కుమార్, రాకేష్ కుమార్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బీమా చేసుకునేవారు బ్యాంకులో ఖాతా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ పేద ప్రజలకు ఆదుకోవాలన్న ఉద్దేశంతో నిరుపేద రైతులకు బీమా సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రతి రైతులు, ప్రజలు ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన బీమా యోజన పొంది తమ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధనకై పోరాటం కొనసాగుతుంది

**- వేములవాడ పట్టణ కాంగ్రెస్ నేతలు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కోసం బుధవారం నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు. మహా ధర్నాలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,అర్బన్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, వకుళాభరణ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య,తదితరులు హాజరై తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని, కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రూ.22 వేలు లంచం తీసుకుంటూ
# ఏసీబీ పట్టుబడ్డ డీటీవో భద్రునాయక్

**- నెలాఖర్లో ఆయన రిటైర్మెంట్ - గతంలో రెండు సార్లు ఏసీబీ ట్రాప్**

**- లంచం అడిగితే 9154388954**

**- నంబర్ కు ఫోన్ చేయండి : కరీంనగర్ ఏసీబీ డిఎస్పీ విజయ్ కుమార్**



**జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఏసిబి అధికారులు రూ. 7 వేలు లంచం తీసుకుంటున్న ఇంజినీర్ను పట్టుకుని పది రోజులు కాలేదు, మరొక అవినీతి అధికారి జగిత్యాల జిల్లా రవాణా అధికారి భద్రునాయక్ ఏసీబీ అధికారులు ట్రాప్ లో పడ్డారు.ప్రజలు అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా ఏసీబీకి ఫోన్ చేయాలని చెబుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ అధికారులు నిత్యం అవినీతి అధికారులను పట్టుకుంటున్నా కొందరిలో మార్పు రావడంలేదు. ఏ మాత్రం భయం లేకుండా ప్రజల వద్ద నుంచి లంచాలు డిమాండ్? చేస్తున్నారు. కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారిని డబ్బుల కోసం వేధిస్తున్నారు. పైసా దేవో తమాషా దేఖో, పైసా ఇవ్వనిదే పనులు చేయడం లేదు. కింది స్థాయి నుంచి ఉన్నతాధికారి వరకు లంచాలు వసూలు చేస్తున్నారు. తాజాగా లంచం తీసుకుంటూ జగిత్యాల ఆర్టీవో అధికారి పట్టుబడ్డాడు.జగిత్యాల జిల్లా డీటీవో బానోత్? భద్రునాయక్? తాటిపల్లి జిల్లా ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో, కోరుట్ల చెందిన ఒక వ్యక్తి నుంచి రూ.22 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కోరుట్లకు చెందిన జేసీబీ యజమాని నుంచి తన డ్రైవర్? ద్వారా బుధవారం లంచం డబ్బులు తీసుకుంటుండగా కరీంనగర్? ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్? హ్యాండెడ్?గా పట్టుకున్నారు. వెహికిల్స్ తనిఖీల్లో భాగంగా జగిత్యాల డీటీవో ఓ జేసీబీని పట్టుకున్నారు. ఇందుకు మొదట రూ.40 వేలు డిమాండ్ చేసి తర్వాత కొంత తగ్గించి రూ.35 వేలు డిమాండ్? చేయగా చివరకు బేరం కుదుర్చుకున్నాడని, 2025 ఆగస్టు 8 న రూ.13 వేలు ఇచ్చాడని, అనంతరం జేసీబీ యజమాని ఏసీబీని ఆశ్రయించారని తెలిపారు.ఈ క్రమంలో బుధవారం రూ.22 వేలు లంచం తీసుకుంటుండగా డీటీవోతో పాటు అతని డ్రైవర్?ను పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. కాగా సదరు అధికారి గతంలో రెండు సార్లు ఏసీబీ అధికారులకు పట్టుబడడం గమనార్హం.ఇందులో వింతేమిటంటే, ఈ నెలాఖర్లో ఆయన రిటైర్ కాబోతున్నారు. ఈలోపే అత్యాశపడటంతో ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

### లంచం అడిగితే 9154388954 నంబర్ కు ఫోన్ చేయండి : కరీంనగర్ ఏసీబీ డిఎస్పీ విజయ్ కుమార్

ప్రజలు అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా ఏసీబీకి ఫోన్? చేయాలని చెబుతున్నారు. 1064 టోల్? ఫ్రీ నంబర్, వాట్సాప్ నంబర్? 9440446106 కు సమాచారం అందిస్తే అవినీతి అధికారుల పని పడతామని తెలుపుతున్నారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తర్వాత తమ పనులు కావేమోనని పలువురు భయపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. ఎలాంటి భయం వద్దని, సదరు పని పూర్తయ్యే వరకు బాధితులకు ఏసీబీ అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# బిసిలకు రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందే

**- కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ నాయకులు**



**ములుగు(ప్రశ్న న్యూస్)** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనలా మేరకు కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ మహాధర్నా న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ లో పాల్గొన్న కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా మరియు మండల్ ఇంచార్జి జాడి రాంబాబు మాట్లాడుతు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చేపట్టిన పోరు బాట మహాధర్నాలో మంత్రి సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా ఆదేశాల మేరకు ఢిల్లీ లో కన్నాయిగూడెం మండల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను స్వయంగా ఆయన గమనించారని, వారికి విద్య , ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా చట్టసభల్లో సైతం రిజర్వేషన్లు అవసరమని ఆయన భావించారని అందుకే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టో లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని హామి ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి వారికి రాజ్యాధికారం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేయించి, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, వారితో చర్చించి, అసెంబ్లీ లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి, బిసిలకు రిజర్వేషన్ ఆవశ్యకత పైన చర్చించి , అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించామని కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, వారికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలన్నా, వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నా రిజర్వేషన్లు అవసరమని ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు %ంఎ% యాకుబ్ పాషా, బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, మండల కొ ఆర్డినేటర్, దుర్గం ప్రభాకర్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గందర్ల నర్సింగరావు,మైనారిటీ సెల్ మండల్ నాయకులు మీజమిళ్,ఏటూరునాగారం మండల నాయకులు సులేమాన్ కన్నాయిగూడెం మండల్ నాయకులు పీరీల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ సాధికారత సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ కు ఘన నివాళులు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "జయశంకర్ తెలంగాణకే కాదు, బీసీ సమాజానికి గర్వకారణం. బీసీ రిజర్వేషన్ల సాధనకై ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాన్ని కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,నేతలు అంబాటీ సంతోష్, భూమయ్య గౌడ్, దేవయ్య, రామస్వామి గౌడ్, సాయి కృష్ణా, పర్శారాములు, రాజేష్, శ్రీకాంత్, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి: తోలుపు నూరి కృష్ణ గౌడ్



అంబర్ పేట్ ( ప్రశ్న న్యూస్) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బిసి బిల్లు ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో ఢిల్లీలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపు నూరి కృష్ణ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి బీసీల రిజర్వేషన్లు ప్రకటించలేదని అగ్రత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ బిల్లును ఈ పార్లమెంటు సమావేశంలో అమలు చేయాలని తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్టీలకు అతీతంగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాయిమ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించే పార్టీ బిజెపి : బేతి సుభాష్ రెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హబ్సిగూడ డివిజన్ బిజెపి పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం అందించిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై ఎన్నో సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ అందించారని, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండాను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎగరవేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు నంది కంటి శివ, కోకల సత్యనారాయణ,పెంటవెల్లి వెంకన్న, నాగరాజు,అశోక్, బిఎస్ఎన్ఎల్ గణేష్, మల్లేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పాడి పశువులతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**తంగళ్ళపల్లి (ప్రశ్న న్యూస్)** నేడు పంపిణీ చేస్తున్న పాడిపశువులను వినియోగించుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ జిల్లా వెటర్నరీ అధికారిని ఆదేశించారు. నేడు 14 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 28 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు మేం పడుతుందని అన్నారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని అన్నారు. పశువుల ద్వారా ప్రతిరోజు 2000 రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వర్షా కాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని , వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు స్కీం పేరుతో స్కాం లకు పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వ పథకం ద్వారా అందించే బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ దేవస్థానంలో ఉద్యోగాల కుంభకోణం ఆరోపణలపై విచారణ

**- ఈఓ ఆదేశాల మేరకు బాధ్యులపై కేసు నమోదు**


**- అధికారుల విచారణ ప్రారంభం**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం, "రూ.2 లక్షలిస్తే గుడిలో కొలువు" అనే శీర్షికతో 2025 ఆగస్టు 6న ఓ తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనం నేపథ్యంలో చర్యలు ప్రారంభించారు.దేవస్థానం అధికారుల దృష్టికి వచ్చిన సమాచారం ప్రకారం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఆడియో క్లిప్‌లో దేవాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపించాయి. ఈ ఆడియో క్లిప్‌పై సిబ్బందిని సంప్రదించి విచారణ జరిపినపుడు, ఆ గళం "ప్రణయన్ హౌస్ కీపింగ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్","శాన్వి సర్వీసెస్" "శివ బాలాజీ కన్సల్టెన్సీ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ"లకు సూపర్వైజర్‌గా పనిచేస్తున్న బూర్ల లక్ష్మినారాయణ దేనని తేల్చారు.ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించడం జరిగింది.అలాగే, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం. రామకృష్ణారావు,డిప్యూటీ కమిషనర్ టి. వెంకటేష్ లు దేవస్థానానికి వచ్చి విచారణ జరిపి, సమగ్ర రిపోర్టు సమర్పించేందుకు చర్యలు తీసుకున్నారు.

# ఆగని మృణాల్ ఫ్లాపుల పరంపర

సీతారామం, హాయ్ నాన్న చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన బాలీవుడ్ భామ.. మృణాల్ ఠాకూర్. ఐతే గత ఐదారేళ్లలో ఈ రెండూ తప్పితే ఆమె ఖాతాలో చెప్పుకోదగ్గ విజయాలు లేవు. ముఖ్యంగా తాను కథానాయికగా ఎదిగిన బాలీవుడ్లో ఆమెకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 2019లో హృతిక్ రోషన్ మూవీ 'సూపర్ 30'తో బ్రేక్ అందుకున్న మృణాల్.. ఆ తర్వాత బాలీవుడ్లో ఒక్క సక్సెస్ కూడా అందుకోలేకపోయింది. బాట్లా హౌస్, తూఫాన్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా%ఔ% ఇలా వరుసగా పరాజయాలు ఎదుర్కొంది.తాజాగా మృణాల్ ఖాతాలో మరో డిజాస్టర్ జమ అయింది. అదే.. సన్నాఫ్ సర్దార్-2. అజయ్ దేవగణ్ హీరోగా నటించిన ఈ చిత్రం గత శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రి రిలీజ్ బజ్ కూడా పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమాకు ఓపెనింగ్స్ కరవయ్యాయి. 50 పర్సంట్ ఆఫర్ పెట్టినా కూడా తొలి రోజు థియేటర్లలో జనం కనిపించలేదు. దీనికి తోడు సినిమాకు డివైడ్ టాక్ రావడంతో వీకెండ్లో కూడా సినిమా చెప్పుకోదగ్గ వసూళ్లు సాధించలేకపోయింది. వీక్ డేస్ వచ్చేసరికి థియేటర్లు ఖాళీ అయిపోయాయి. చాలా త్వరగా సినిమా డిజాస్టర్ అని తేలిపోయింది. తన సొంత ఇండస్ట్రీలో ఓ హిట్ కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న మృణాల్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. తెలుగులోనూ చివరగా మృణాల్ నటించిన 'ఫ్యామిలీ స్టార్' డిజాస్టర్ అయింది. దీంతో ఇక్కడ కూడా ఆమె కెరీర్ కొంచెం స్లో అయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ అడివి శేష్‌కు జోడీగా నటిస్తున్న 'డెకాయిట్' మూవీ మీదే ఉన్నాయి. మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తాడని పేరున్న శేష్.. ఆమెకు ఓ హిట్ ఇస్తాడనే ఆశలున్నాయి.



## పరశురాముడి విశ్వరూపానికి
# పూనకాలు ఖాయం

మహావతార్ నరసింహ అంచనాలకు మించి బ్లాక్ బస్టర్ కావడం ఇండస్ట్రీ వర్గాలను నివ్వెరపరుస్తోంది. క్రేజీ ప్యాన్ ఇండియా మూవీస్ హరిహర వీరమల్లు, కింగ్డమ్ లను దాటుకుని మరీ భీభత్సం చేయడం ఎవరూ ఊహించనిది. ఒక యానిమేషన్ మూవీ వంద కోట్లకు పైగా వసూలు చేస్తుందని ఎవరు గెస్ చేస్తారు. ఎలాంటి ప్రమోషన్లు లేకుండా కేవలం మౌత్ పబ్లిసిటీతో ఇంత సక్సెస్ కావడం కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. దర్శకుడు అశ్విన్ కుమార్, ప్రొడక్షన్ పార్ట్ నర్ హెూంబాలే ఫిలిమ్స్ కి ఇది జాక్ పాట్ గా మారింది. ఈ సిరీస్ లో నెక్స్ట్ వస్తున్న సినిమా మహావతార్ పరశురామ. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.శ్రీమహావిష్ణువు దశావతారాలలో పరశురాముడు ఆరోది. త్రేతాయుగం ఆరంభంలో ఉద్భవిస్తాడు. కుల అధికార మదంతో విర్రవీగుతున్న క్షత్రియులను అంతమొందించిన చరిత్ర ఆయనది. భార్గవరాముడు, జమదగ్ని అనే మారుపేర్లు ఉంటాయి. పరశురాముడికి రామాయణ, మహాభారతం రెండు ఇతిహాసాలతోనూ సంబంధం ఉంది. శివ ధనుస్సును విరిచినందుకు రాముడిపై యుద్ధం ప్రకటించడం, ఆ తర్వాత శాంతించి విష్ణుచాపాన్ని అందించడం పురాణాల్లో ఉంది. భారతంలో కర్ణుడు, భీష్ముడు, ద్రోణాచార్యుడు ముగ్గురు అతిరధమహారధులకు పరశురాముడు గురువు. చెప్పుకుంటూ పోతే చాలా పెద్ద వీరోచిత గాథ అవుతుంది. ఇప్పటిదాకా సినిమాల్లో ఎవరూ పరశురాముడిని హీరోగా చేసి సినిమాలు తీయలేదు. ఒక భాగంగా చూపించడమో లేదా టైటిల్ గా వాడుకోవడమో తప్పింది తన గొప్పదనాన్ని చాటే ప్రయత్నాలు పెద్దగా జరగలేదు. ఇప్పటి తరానికి అది తెలిసేలా స్క్రిప్ట్ సిద్ధం చేశారని సమాచారం.





## ఈ వీకెండ్
# మహేష్‌కేనా?


టాలీవుడ్లో వరుసగా రెండు వారాలు మంచి క్రేజున్న సినిమాలు రిలీజయ్యాయి. జులై 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చిత్రం 'హరిహర వీరమల్లు' రిలీజైంది. తర్వాతి వారం విజయ్ దేవరకొండ మూవీ 'కింగ్డమ్' సందడి చేసింది. ఈ రెండు చిత్రాలూ వీకెండ్ వరకు మంచి వసూళ్లే సాధించాయి. మరోవైపు కన్నడ అనువాదం అయిన యానిమేషన్ మూవీ 'మహావతార నరసింహ' వీకెండ్, వీక్ డేస్ అని తేడా లేకుండా మంచి వసూళ్లు సాధిస్తూ దూసుకెళ్తోంది. పవన్ సినిమా థియేటర్ల నుంచి దాదాపుగా లేచిపోయింది. విజయ్ మూవీ కూడా వీకెండ్ తర్వాత వీక్ అయింది. ఇక ఈ వారాంతం విషయానికి వస్తే.. తెలుగు నుంచి చెప్పుకోదగ్గ సినిమాలేవీ రిలీజయ్యేలా కనిపించడం లేదు. కన్నడ అనువాద చిత్రం 'సు ఫ్రమ్ సో'ను మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తోంది కానీ.. ప్రస్తుతానికైతే దానికి పెద్దగా బజ్ లేదు. రిలీజ్ తర్వాత కథ మారుతుందేమో చూడాలి. మరి ఈ వారానికి బాక్సాఫీస్ లీడర్‌గా నిలిచే సినిమా ఏది అంటే.. కొత్త సినిమాలేవీ కాదు, 20 ఏళ్ల కిందటి చిత్రం కావచ్చు అనే అంచనాలు కలుగుతున్నాయి. ఆ సినిమానే.. అతడు. టాలీవుడ్లో రీ రిలీజ్ ట్రెండుకు మంచి ఊపు తెచ్చినవి మహేష్ బాబు సినిమాలే. పోకిరి, ఒక్కడు, మురారి, ఖలేజా లాంటి సినిమాలు ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచేలా వసూళ్లు సాధించాయి.

# మరీ ఇంత 'మాస్' ఏంటి రాజా



స్టార్ హీరోల సినిమాల్లో ఎంత మాస్ కోసమైనా సరే కొన్ని పరిమితులు పెట్టుకోవాల్సిందే. లేదంటే సోషల్ మీడియా యుగంలో కామెంట్లు తప్పవు. ప్రతిదీ శల్యపరీక్షకు గురవుతున్న ట్రెండ్ లో జాగ్రత్తగా ఉంటేనే నెగటివిటీ చేరకుండా ఉంటుంది. తాజాగా రవితేజ మాస్ జాతర నుంచి కొత్త సాంగ్ 'ఓలే ఓలే గుంట నీ అయ్యకాడ ఉంటా' రిలీజయ్యింది. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ పాటకు భాస్కర్ యాదవ్ సాహిత్యం అందించారు. ఏదో క్యాచీ పదాలతో ప్రాసల కోసం పాకులాడితే తప్పు లేదు కానీ మరీ ఊర నాటు స్టైల్ లో నీ యమ్మ, అక్క, తల్లి, చెల్లి, ఉంటా తింటా పంటా అంటూ ఏదేదో రాసేసి వాయిద్యాలతో హెూరెత్తించేశారు. దీని మీద మ్యూజిక్ లవర్స్ నుంచి మిశ్రమ స్పందన కనిపిస్తోంది. ధమాకా కాంబినేషన్ కావడంతో అంచనాలు మాములుగా లేవు. సాధారణంగా రవితేజ, శ్రీలీల డాన్స్ చేస్తుంటే ఆ ఎనర్జీ చూసేందుకు రెండు కళ్ళు చాలవు. పల్సర్ బైక్, దించక్ దించక్, దండడ్ కడియాల్ పాటలు అంత పెద్ద హిట్టవ్వడానికి కారణం వీళిద్దరి కెమిస్ట్రీనే. కానీ ఇప్పుడీ ఓలే ఓలేలో పదాల డామినేషన్ వల్ల ఆ జంట డాన్స్ పూర్తిగా ఎంజాయ్ చేయలేని పరిస్థితి. ఇలాంటి పాటలు రాయడానికి స్పెషలిస్ట్ గా పేరున్న కాసర్ల శ్యామ్ ని కాకుండా భాస్కర్ యాదవ్‌ని ఎంచుకోవడం వెనుక ఉద్దేశం ఏదైనా మిక్స్డ్ రెస్పాన్స్ కు ఇదీ కారణమే. దీనికి సమర్థింపుగా ఎలాంటి సమాధానం వస్తుందనేది పక్కనపెడితే వైరల్ ప్రపంచంలో ఇలాంటివి హిట్ అయినా

## కింగ్డమ్ లెక్క ఎక్కడ
# తప్పుతోంది



గత సినిమాలు ది ఫ్యామిలీ స్టార్, లైగర్ తో పోలిస్తే కింగ్డమ్ మెరుగ్గానే అనిపించుకుంది. అయితే యునానిమస్ టాక్ తెచ్చుకోవడానికి అది సరిపోలేని వైనం కలెక్షన్లలో కనిపిస్తోంది. సోమవారం ఆక్యుపెన్సీలు తగ్గడం సహజమే అయినా ఆశించిన దానికన్నా తక్కువ స్థాయిలో కింగ్డమ్ నెంబర్లు పడిపోవడం అభిమానుల్లో ఖంగారు కలిగిస్తోంది. ఆదివారం మంచి అంకెలు నమోదు చేసినప్పటికీ యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహను ఓవర్ టేక్ చేయలేకపోవడం చూస్తే అన్ని వర్గాలను కింగ్డమ్ మెప్పించలేదనే వాస్తవం తేటతెల్లమవుతోంది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు టీమ్ ఇంటర్వ్యూలు ఇస్తున్నా పనవ్వడం లేదు. ముఖ్యంగా సెకండాఫ్ మీద వచ్చిన ఫీడ్ బ్యాక్ కింగ్డమ్ మొత్తం ఫలితాన్ని శాశిస్తోంది. నిర్మాత నాగవంశీ పెట్టుకున్న నమ్మకం పూర్తి స్థాయిలో నెరవేరేలా లేదు. మొదటి రోజు ఓపెనింగ్స్, రివ్యూలు చూసి విజయ్ దేవరకొండకు హిట్టు దక్కిందని సంబర పడ్డ అభిమానులకు ఆ ఆశ అట్టే నిలవలేదు.


అయితే ఈ వారం చెప్పుకోదగ్గ పెద్ద రిలీజులు లేకపోవడంతో ఇంకో వీకెండ్ రూపంలో మరో అవకాశం వెయిట్ చేస్తోంది. ఇక్కడ రెండు అడ్డంకులున్నాయి. అతడు రీ రిలీజ్ పెద్ద ఎత్తున ట్రెండయ్యేలా ఉంది. ఖలేజా, మురారి రేంజ్ రెస్పాన్స్ ఉంటే మాత్రం కింగ్డమ్ వారాంతం ఆశలు గల్లంతవుతాయి. ఇంకోవైపు మహావతార్ నరసింహ అప్పుడు కూడా శాంతించేలా లేదు. థియేటర్లో చూడాలని వెయిట్ చేస్తున్న ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. మొన్న శని ఆదివారాలు టికెట్లు దొరక్క నిరాశ పడిన సంఖ్య లక్షల్లో ఉంది. వాళ్లంతా నెక్స్ట్ సండే నాడు ఖచ్చితంగా చూస్తారు. సో కింగ్డమ్ కు ఇవి ప్రతిబంధకాలుగా మారతాయి.

# చిరంజీవిని కలిసిన నిర్మాతలు



సినీ కార్మికుల బంద్‌పై చర్చించడానికి తెలుగు చిత్ర పరిశ్రమ నిర్మాతలంతా కలిసి చిరంజీవిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వేతనాల పెంపు వి వాదం, యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ తీసుకు న్న నిర్ణయాలను చిరంజీవికి వివరించారు. డి.సురేష్ బాబు, అల్లు అరవింద్, దామోదర్ ప్రసాద్, సి.కల్యాణ్, సుప్రియ, మైత్రీ రవి త దితరులు మెగాస్టార్‌ను కలిసి మాట్లాడారు. అనంతరం సి.కళ్యాణ్ మాట్లాడుతూ "నిర్మాతలు అందరం చిరంజీవిని కలిశాము. సమస్యలు వివరించాము. ఈ సందర్భంగా షూ టింగ్స్ ఆగడం బాధాకరమని ఆయన అన్నారు. మీ వైపు విన్నాను, ఫెడరేషన్ వాళ్ల వర్ష న్ కూడా వినాలన్నారు. రెండు, మూడు రో జులు ఎదురుచూద్దాం. మీరు సమస్యను సా మరస్యపూర్వకంగా పరిష్కరించుకోండి. లే కుంటే తాను జోక్యం చేసుకుంటానన్నారు"అని తెలిపారు. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ "నిర్మాత లేకుంటే సినిమా లేదు, కార్మికులు లేకుండా సినిమా పూర్తికాదు. చిరంజీవి, పవన్ కల్యాణ్‌లకు అందరు కావాలి. చిత్ర పరిశ్రమలో వేతనాల వివాదం ఎప్పుడు ఉండేదే. ఆ హడావిడి కొద్దిరోజులే ఉంటుంది. మళ్లీ సద్దుమణుగుతుందనే విషయం అందిరికీ తెలిసిందే. చిత్ర పరిశ్రమకు స్కిల్ డెవలప్‌మెంట్ అవసరం. అది ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉంటేనే బావుంటుంది"అని అన్నారు. ఇక మరోవైపు సినీ కార్మికుల ఆందోళనపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించా రు. "కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాదులో బతకాలంటే వారికి జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన త ర్వాత కార్మికులతో మాట్లాడతాను. ఈ అం శాలన్నిటిని కూడా దిల్ రాజుకు అప్పగించాము, ఆయన చర్చిస్తున్నారు"అని మంత్రి తెలిపారు. నిర్మాతలు పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు.. టికెట్ల ధరలు పెంచేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తుంది.. కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై నిర్మాతలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఆయ న ఈ సందర్భంగా అన్నారు.

# 'ఎగరేరు నీ రెక్కలే..'



'సినిమా బండి' ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాంద్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజరు డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రీలిజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'ఎగరేరు నీ రెక్కలే..' పాటని రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు గోపీ సుందర్ మనసు హత్తుకునేలా అద్భుతంగా కంపోజ్ చేశారు. వనమాలి రాసిన లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా ఉన్నాయి. రితేష్ జి రావు తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత జర్నీ ఎమోషనల్ అండ్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన లోకేషన్స్‌లో చిత్రీకరించిన ఈ సాంగ్ విజువల్‌గా చాలా గ్రాండ్‌గా ఉండటంతో ఈ సాంగ్ ఇన్‌స్టంట్‌గా హిట్ అయ్యింది. ఈ నెల 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. రాగ్ మయూర్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం: ప్రవీణ్ కాంద్రేగుల, నిర్మాతలు: విజరు డొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కొప్పు, సంగీతం: గోపీ సుందర్, సాహిత్యం: వనమాలి, రచయితలు: పూజిత శ్రీకాంతి, ప్రహాస్ బొప్పూడి, స్క్రిప్ట్ డాక్టర్: కృష్ణ ప్రత్యూష, డీవోపీ: మృదుల్ సుజిత్ సేన్, ఎడిటర్: ధర్మేంద్ర కాకరాల సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ కళింగ.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థి అన్విత్ పటేల్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** బెంగళూర్ లో ఇటీవల జరిగిన 13వ షోటోఖాన్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్ బర్కత్ పుర బ్రాంచ్ 8వ తరగతి విద్యార్థి లక్కాకుల అన్విత్ పటేల్ తెలంగాణ రాష్ట్రం తరపున జీవీఆర్ కరాటే అకాడమీ ద్వారా కటా, కుమితి విభాగాల్లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. అకాడమి విద్యార్థులతో కలిసి ఓవరాల్ ఛాంపియన్ షిఫ్ ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం బర్కత్ పుర లోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రిన్సిపాల్ రూబీనా విద్యార్థి అన్విత్ పటేల్ ను సత్కరించి అభినందించారు. స్కూల్ డీన్ రమేష్, సీ బ్యాచ్ ఇంచార్జ్ గాయత్రి, టీచర్స్ కె.క్రిష్ణకుమారి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ ఏరియా లోగల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి ముర్రు పాలును శిశువు జన్మించిన ఒక గంటలోపు పట్టించాలని, పోషకాహారం, పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ శోభ,ఆయా, తల్లులు,గర్భిణీ లు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని స్మరించారు. 1969 ఉద్యమం నుండి కెసిఆర్‌తో కలిసి రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు,నిమ్మశెట్టి విజయ్,సిరిగిరి చందు,మారం కుమార్,నరాల శేఖర్,కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తడగొండలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు, తన జీవితాన్నే తెలంగాణ ఉద్యమానికి అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హుస్సేన్, మండల శ్రీను, ఎండి రఫీక్, ఏఎన్ఎం వసంత, సబిత, కార్యదర్శి సుమలత, విఓఏ మమత, ఆశా వర్కర్లు అనసూర్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

# చెఱకు సాగు రైతాంగానికి లాభదాయకం

- శాస్త్రవేత్త డాక్టర్ : మదన్ మోహన్ రెడ్డి
- చెఱకు పంటలపై శాస్త్రవేత్తల సలహాలు %-% రైతుల కోసం చర్చాగోష్టి



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో చెఱకు పంటలలో ఆధునిక యాజమాన్య పద్ధతులపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడిలో చెఱకు సాగు లాభదాయకమని పేర్కొన్నారు. ప్రాంతీయ చెఱకు,వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. రాకేష్ చెఱకు రకాల గుణగణాలు, మొలక తోటలు, విత్తనోత్పత్తిలో జాగ్రత్తలు వివరించారు. డా. కృష్ణ చైతన్య చెఱకు పంటలకు సరైన నేలలు, ఎరువుల యాజమాన్యంపై రైతులకు సూచనలు ఇచ్చారు. డా. సాయి చరణ్ పురుగుల నియంత్రణ పద్ధతులు వివరించగా, డా. ఎం. రాజేంద్ర ప్రసాద్ ఎర్ర కుళ్ళు, కాటుక, వడలు తెగుళ్ల నివారణ చర్యలు వివరించారు. డా. బి. హరికృష్ణ మాట్లాడుతూ రైతులు చెఱకు సాగులో ఆసక్తి చూపడం శుభపరిణామమని, శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. సమత పరమేశ్వరి కలుపు నివారణ, నీటి యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. డా. రాంప్రసాద్,డా. హరీష్ కుమార్ శర్మ వివిధ పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి ప్రాముఖ్యతను వివరించారు. చర్చ అనంతరం శాస్త్రవేత్తలు రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రత్యక్షంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. బి. హరికృష్ణ, డా. మదన్ మోహన్ రెడ్డి, డా. రాజేంద్ర ప్రసాద్, డా. రాంప్రసాద్, డా. సమతా పరమేశ్వరి, డా. కృష్ణ చైతన్య, డా. రాకేష్, డా. సాయి చరణ్, డా. హరీష్ కుమార్ శర్మ, మండల వ్యవసాయ అధికారి ప్రణీత,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీదేవి,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి, చెఱకు సాగుదారులు,తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రం సందర్శన రైతులకి అవగాహనా సదస్సు



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోని దుబ్బాక గ్రామం లో నరేష్ గౌడ్ ఆయిల్ పామ్ క్షేత్రం లో గెల ల కొత చేయడం జరిగింది. ఈ క్షేత్రం లో మండలం లోని దుబ్బాక, మైలారం , చల్లగర్గ హొన్నజీపేట్, రామడుగు సీతాయిపేట్ ధర్పల్లి గ్రామాలకి చెందిన రైతులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడం వాళ్ళ మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరి కి అవసరమయ్యే నీటితో 3 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ పంట నాటిన 4 సంవత్సరాల నుండి ఎకరానికి 10 టన్నుల వరకి దిగుబడి వస్తుంది. ప్రస్తుతం టన్ కు 18000 రూపాయల ధర ఉంది కావున రైతులు వరి కి బదులుగా ఆయిల్ పామ్ సాగు చేసుకోవడం వళ్ళ అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకి డ్రిప్ పరికరాలు సబ్సిడీ ద్వారా అందిస్తూ ఎకరానికి 4200/- రూపాయలు ఒక సంవత్సరానికి 4సంవత్సరాల వరకి రైతులకి ఆయిల్ పామ్ లో అంతర పంటల సాగు కి పెట్టుబడి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో (ఏ ఈ ఓ) లు మధుసూదన్, లావణ్య, స్నేహలత, ఆయిల్ పామ్ కంపెనీ క్లస్టర్ ఆఫీసర్ భూమేష్,రైతులు నరేష్ గౌడ్, సుభాష్ రెడ్డి, భగవంత్ రెడ్డి, సురేష్ గురజాల చిన్న రాములు, నల్ల పెంటయ్య, కర్క బల్ రెడ్డి, మెతుకు గంగ రెడ్డి, భూమా గౌడ్, కొట్టాల లక్ష్మి ,కూర గంగాధర్, గడ్డం చిన్న గంగ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సితాయిపేట్ లో సబ్ స్టేషన్షన్ కొరకు స్థల పరిశీలన



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ సితాయి పేట గ్రామంలో విద్యుత్ కొరత చాలా ఉంది. వారి సమస్యను స్థానిక ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి ఎమ్మెల్యే స్పందించి ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ను స్థల పరిశీలన చేసిన మూలంగా ఎమ్మార్వో శాంత ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి స్థల పరిశీలన చేసి రమ్మని ఆదేశాల మేరకు ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు సీతాయుపేట మాజీ సర్పంచ్ లోక్కిడి రాములు, సితాయిపేట్ విడీసీ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు కలిసి సీతాయిపేటలో గల డంపింగ్ యార్డ్ పక్కన స్థల పరిశీలన చేయడం జరిగింది. ధర్పల్లి మండల ఎమ్మార్వో శాంత ఆదేశాల మేరకు సర్వేర్, ఆర్ ఐ రాజేశ్వర్ వారితో కలిసి సితాయిపేట్ గ్రామానికి వచ్చి స్థల పరిశీలన చేసి రిపోర్టు ధర్పల్లి మండలం ఎమ్మార్వో శాంత కు ఇచ్చిన రెవెన్యూ అధికారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాంగిత్యా నాయక్, సీతయిపేట మాజీ సర్పంచ్ లోక్కిడి రాములు, ఆశన్న, వీడిసి చైర్మన్ మరియు సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి వేడుకలుజీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యునస్ ,బీసీ సంక్షేమ అధికారి జగదీష్ , సహాయ అధికారి, గంగా కిషన్ . ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, వసతి గృహ సంక్షేమ అధికారులు, బీసీ సంఘం నాయకులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మల్లా రాజిరెడ్డి పై అరెస్ట్ వారెంట్ జారీ చేసిన కోర్టు.



**పెద్దపల్లి ( ప్రశ్న న్యూస్)** మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ మురళి అలియాస్ మీసన్న అలియాస్ మలోక్ అలియాస్ దేశ్ పాండే అలియాస్ లక్ష్మణ్ ను ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చతిస్గడ్ రాష్ట్ర కాంకేర్ జిల్లా సెషన్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బుధవారం కాంకేర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్ కే సేతీయ, కానిస్టేబుల్ మనోహర్ లు స్థానిక పోలీసులతో కలిసి మల్లా రాజిరెడ్డి స్వగ్రామం శాస్త్రులపల్లి వెళ్లి ఆయన నివాసం లో ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసును అంటించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మల్లా రాజిరెడ్డి పై క్రైమ్ నెంబర్ 09/2025 ప్రకారం వివిధ సెక్షన్ల క్రింద కేసులు బీ ఎన్ ఎస్ 191(2), 191(3), 190, 109, బీ ఎన్ ఎస్ 25, 27,అంసెట్ 13, 38(2), 39(2) యూ ఏ పి ఏ, సెక్షన్ల క్రింద కేసులు నమోదయాయని, కాంకేర్ జిల్లా స్పెషల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని వచ్చే నెల 11న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావలసి ఉంటుందని వారు పేర్కొన్నారు

# తెలంగాణ పోరాట యోధుడు జయశంకర్

- జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు!



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జయశంకర్ సేవలను త్యాగాల గురించి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని మంథని బిఆర్ఎస్ పార్టీ, మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్ అన్నారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మంథనిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు ఆయన సేవలను ఎగోలపు శంకర్ గౌడ్, స్మరించు కున్నారు తెలంగాణ జాతిపిత జయశంకర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటా రని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఏజెండాను ఆయన వదిలిపెట్టలేద న్నారు తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా బతికి కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన స్ఫూర్తి జయశంకర్ అని ఆయన అన్నారు. అయన తెలంగాణ పోరాట యోధుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ప్రజలు ఏ విధంగా నష్ట పోయారో ఎప్పటికప్పుడు గణాంకాల తో వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాల పాటు సజీవంగా ఉంచిన ఘనత జయశంకర్ దేనని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు. ఏగోలపు శంకర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, మాచిడి రాజు గౌడ్, ఆసిఫ్ ఖాన్, పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య, గొబ్బూరి వంశీ, బొడ్డు మహేందర్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పుట్ట మధు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెలో నిలిచిపోయిన గొప్ప నాయకుడు గద్దర్.

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం.
- బి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ 2వ వర్ధంతి.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తన ఆట పాటలతో ప్రజల మనస్సులు గెలుచుకున్న గొప్ప నాయకుడు గద్దర్ అనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం అన్నారు. నర్సాపూర్ బస్సు స్టాండ్ ముందు గద్దర్ 2వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్ర పట్టానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామజిక పోరాటాలు, ప్రజా ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేమాని, ఆయన ఆట పాట సమాజంలో ఎప్పటికి చిరస్థాయిలో నిలిచిపోతాయాన్ని కొనియాడారు.

ఈ కార్యక్రమం లో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సంజీవ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ఊరట్ల శివ, కళాకారులూ రమేష్, కృష్ణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, మాలమహానాడు నర్సాపూర్ మండల అధ్యక్షులు యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు భిక్షపతి, నరేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల పంచాయతీలో 30వేలు వసూల్ చేసిన నీచ్ కమీనే కుత్తేలు

- కత్తులతో పొడిచిన చెప్పులతో కొట్టిన మారని పెద్ద మనుషులు - కుక్కలను చంపినందుకు 15000, చిన్నపిల్లను కొట్టినందుకు 15000 వసూల్
- సెటిల్మెంట్ మాఫియాకు అండగా నిలుస్తున్న అక్రమార్కులు - ఇంట్లో చిప్పలు కొట్లాడిన ఇస్త్రి బట్టలు లేకుండా రోడ్లు ఎక్కని పెద్ద మనుషులపై ప్రత్యేక కథనం
- పెద్దమనిషి పిశాచాల పీడ నుండి కాపాడాలంటున్న ప్రజలు - తెలంగాణ మాండలికంలో కథనాన్ని అందించడం జరుగుతుంది. ఆంధ్ర ప్రజానీకం మంచి మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తూ



**(దుర్గం విజయ్ బాబు-ప్రశ్న న్యూస్ బ్యూరో)** ఇంట్లో లొల్లి అయినా బయట గొడవైన గేట్ల కాడ పంచాయతీ అయినా చచ్చిన గోడ్డు కళేబరం ముందు పీతిరి గద్దలు ( రాబందులు) వాలినట్లు వాలిపోతారు అక్కడ, దడవతుల పేర్లతో డిపాజిట్ల పేర్లతో వేల రూపాయలు పెట్టించి అందిన కాడికి దోచుకుంటారు వాళ్లే పెద్దమనుషులు. పెద్దమనుషుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి. పేదోడు నుండి మొదలు ఉన్నోడి వరకు వీరికి బలి కావాల్సిందే. పంచాయతీ మొదలుపెట్టారంటే రోజులు గడవాల్సిందే నెలలు నిండాల్సిందే. పంచాయతీని తెంచకుండా న్యాయం చెప్పకుండా లక్షల రూపాయలు దోచుకుంటారు. మద్యం, బిర్యానీలు, సిగరెట్లకే వేల రూపాయలు అయిపోతుంటాయి. ప్రతి పెద్దమనిషి రోజువారి కూలి తీసుకుంటూ రోజులు గడుపుతుంటారు. పోలీస్ స్టేషన్లో మేం చెప్పినట్టు వింటారంటూ చెప్పుకుంటూ ప్రజలను వేధిస్తుంటారు. పంచాయతీల పేర్లతో మహిళలను లొంగదీసుకునే వారు కూడా ఉంటారు. పంచాయతీలతో విసిగి మహిళలను వేధిస్తున్నారని నెపంతో కత్తులతో పొడిచి చంపిన ఘటనలు కూడా జరిగాయి. సంసారాలను నాశనం చేస్తున్నారంటూ చెప్పులు విరిగే దాకా కోట్టిన మహిళలు కూడా ఉన్నారు. అయినా ఈ పెద్ద మనుషులలో మార్పు రాకపోవడం అవినీతి అధికారుల అండ దండాలతో చలామణి అవుతూ మూడు లొల్లులు ఆరు పంచాయతీలతో కాలం వెళ్లదీస్తున్న పెద్ద మనుషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### కుక్కలను చంపినందుకు 15000, చిన్నపిల్లను కొట్టినందుకు 15000 వసూల్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో వేణు అనే వ్యక్తి రెండు పెంపుడు కుక్కలను పెంచుకుంటున్నాడు. వ్యవసాయ పొలం దగ్గర, ఇంటిదగ్గర కోతుల బెడద ఎక్కువ ఉండడంతో రక్షణగా కుక్కలను పెంచుకుంటున్నాడు. వేణు పెంచుకుంటున్న కుక్కలు అనుమానాస్పదంగా చనిపోవడంతో అదే కాలనీలో నివసిస్తున్న కిరణ్ అనే వ్యక్తి చంపాడంటూ ఆరోపించడంతో గొడవకు దారితీసింది. మా పిల్లలపైకి మేము పంచుకుంటున్న కోళ్లు, గొర్ల పై కుక్కలు దాడి చేస్తున్నాయని కిరణ్ ఆరోపించాడు. చిలికి చిలికి గాలి వానలా రెండు కుటుంబాలలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ఆ గొడవలో వేణు కూతురికి తల పైన దెబ్బ తగలడంతో పెద్దమనుషులు పంచాయతీ తయారు చేశారు. రెండు కుటుంబాలు ఆవేశంగా రాత్రి గొడవ పెట్టుకున్నామని మరోసారి గొడవ పెట్టుకోవద్దు అంటూ చేతిలో చేయి కలిపి ఒకరికొకరు క్షమాపణలు చెప్పుకున్నారు. కానీ కుక్కలను చంపినందుకు చిన్నపిల్లలు కొట్టినందుకు పోలీసులు పెద్ద కేసులు పెడతారు అంటూ బెదిరించి పోలీసులకు మేము చెబుతాము అంటూ 15 వేల రూపాయలు తీసుకున్నారు. అదేవిధంగా వేణు అనే వ్యక్తిని కూడా కులం పేరుతో దూషించావు పెద్ద కేస్ అవుతుంది జైల్లో నుండి బయటకు రావు అంటూ బెదిరించి 15వేల రూపాయలు తీసుకున్నారు. ఈ 30 వేల రూపాయల నుండి పోలీసులకు ఇవ్వాలి. పెద్ద మనుషులం పంచాయతీ చేశామంటూ తీసుకున్నారని బాధితులు ఆరోపించారు.

### పెద్దమనుషులకు ముట్టింది ఎంత పోలీసులకు ఇచ్చింది ఎంత.?

పంచాయతీ పేరుతో బెదిరించి 30 వేల రూపాయలు వసూలు చేసి పంచుకోవడమే కాకుండా పోలీసులకు ఇచ్చామంటూ పోలీస్ శాఖకు మచ్చ తెచ్చేలాగా వ్యవహరిస్తున్న పెద్దమనుషులపై వారికి అండదండలు ఇస్తున్న అధికారులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

### బిడ్డను హాస్పిటల్ చూపించడానికి పైసల్ లెవని కన్నీళ్లు పెట్టుకున్న తండ్రి

ఆవేశపడి గొడవ పెట్టుకున్నామని తోపులాటలు నా కూతురికి తలకు దెబ్బ తగలడంతో పెద్దమనుషులను ఆశ్రయిస్తే కులం పేరుతో దూషించావని బెదిరించి 15 వేల రూపాయలు తీసుకున్నారని, అప్పు తీసుకువచ్చి దడవత్ పెట్టానని ఈరోజు నా కూతుర్ని ఆసుపత్రిలో చూపించడానికి పైసలు లేవు అని కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆవేశంలో గొడవ పెట్టుకున్నాం చిన్నపిల్ల మధ్యలోకి రావడంతో దెబ్బ తాకింది. కావాలని నా కుటుంబంలో నుంచి ఎవరు కొట్టలేదు. నా బిడ్డకు తాకిన ఆ బిడ్డకు తాకిన ఒకటే కదా అని 15000 ఆస్పత్రిలో చూపించుకుంటారు కావచ్చు అని ఇచ్చిన కానీ వాళ్ల దగ్గర 15వేల రూపాయలు మా దగ్గర 15 వేల రూపాయలు తీసుకొని ఇంత అన్యాయం చేస్తారని అనుకోలేదని కిరణ్ బాధపడుతూ తెలియజేశాడు.

### సెటిల్మెంట్ మాఫియాకు అండగా నిలుస్తున్న అక్రమార్కులు

ఇసుక మాఫియా, మట్టి మాఫియా, భూమాఫియా లాగే ఈ సెటిల్మెంట్ మాఫియా తయారైంది. సమస్య ఏదైనా అందులో దూరడం పంచాయతీల పేరుతో వేధించడం పోలీస్ కేసులు పెడతామంటూ బెదిరించడం పోలీస్ కేసులు కాకుండా చూస్తామంటూ పోలీసులతో పరిచయాలు ఉన్నాయంటూ మోసాలకు పాల్పడుతున్న పెద్దమనుషుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### ఇంట్లో చిప్పలు కొట్లాడిన ఇస్త్రి బట్టలు లేకుండా రోడ్లు ఎక్కని పెద్ద మనుషులు

పంచాయతీలో పెద్దమనుషులు ఇంట్లో మాత్రం చిల్లర గాళ్ళ కంటే హీనంగా చూసే కుటుంబ సభ్యులు. పనిచేయరు పైసలు సంపాదించారు. వారానికో నెలకో పంచాయతీ దొరికితే కడుపునిండా తిని, కక్కే దాకా తాగి పంచాయతీలో ఎవడన్న గల్లా బట్టి తంతే దావఖాన లో చూపించుకోవడానికి ఉన్న పైసలు ఉడకట్టుకుంటారు. వీళ్ళ జల్సా ఖర్చులకు వీళ్ళ సోకులకు పంచాయతీలో దోసుకున్న సొమ్ములు కూడా పోగొట్టుకుంటారు. ఇంట్లో బియ్యం లేవు అని పెళ్ళాం, సంపాదిస్తా లేవని ఇంట్లో పిల్లలు కూడా నీచ్ కమీనే కుత్తే గాలుగానే చూస్తారు. ఇటు కుటుంబం నుంచి ఆదరణ లేక అటు సమాజం నుంచి చిన్నచూపు చూడడంతో తాగుడుకు బానిసై ఎవరు తాగిపిస్తారా ఎవరు పైసలు ఇస్తారా అంటూ అడుక్కునే వారిగా తయారవుతున్నారు ఈ పెద్ద మనుషులు.

### పెద్దమనిషి పిశాచాల పీడ నుండి కాపాడాలంటున్న ప్రజలు

పంచాయతీల పేర్లతో బెదిరించడం వేధించడం నిత్యం జరుగుతుండడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. చిన్న సమస్యను కూడా పెద్దది చేసి పబ్బం గడుపుకుంటున్న పెద్దమనుషుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో ఎన్నో కుటుంబాలను రోడ్డున పడవేస్తారని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. పెద్దమనిషి పిశాచాల పీడ నుండి ప్రజలను కాపాడాలంటున్న బాధితులు.

# నిరుద్యోగ నోటిఫికేషన్ల విడుదల నిర్లక్ష్యం

- ముఖ్యమంత్రి నిరంకుశ వైఖరిని మేధావులు, బుద్ధి జీవులు ఖండించాలి
- కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడానికి నిరుద్యోగులు,సబ్బండ వర్గాలు కారణం
- జర్నలిస్టులు, పత్రికల ద్వారా నిరుద్యోగులు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని అందలమెక్కిస్తే నిరుద్యోగులకు నిరాశ , నిస్పృహ మిగిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బావ ప్రకటన స్వేచ్ఛపై ప్రభుత్వం చేస్తున్నా అవాక్కులు,చెవాక్కులు ఇకపై చెల్లవు చెల్లవు




**మంథని ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడడానికి జర్నలిస్టులు, పత్రికల ద్వారా ప్రముఖ పాత్ర పోషించారు. నిరుద్యోగులు, సబ్బండ వర్గాలను చైతన్యపరిచి నిరుద్యోగులు ప్రచారం చేసి అందలం ఎక్కిస్తే రాష్ట్రంలోనున్న నిరుద్యోగులకు నోటిఫికేషన్ల విషయంలో గుండు సున్నా చేస్తున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. పూర్వకాలంలో తెలంగాణలో పరిపాలించిన నైజాము ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర ప్రముఖ కవులకు దక్కింది. నైజాము పిచాచమా నీలాంటి రాజు కనబడలేదు అన్నా దాశరథి వాక్యాలను రుజువు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు విడిపోవడానికి కాలోజి నారాయణ రావు, ప్రొఫెసర్ జయశంకర్, కొండ లక్ష్మణ్ బాపూజీ మొదలగువారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడడానికి చేసిన సేవలు అనిర్వచనీయమైనవి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు కళ సాకారమైంది.ఇంకా ఎందరెందరో త్యాగ ఫలితంగా ప్రభుత్వాలు ,రాష్ట్రాలు ఏర్పడిన చరిత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయి నిరుద్యోగులతోటి ఏమీ అవుతది అనే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నాడు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించిన తీరును ప్రజలు గమనిస్తున్నారు ఇలాంటి విషయాలపైన ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకునే చరిత్ర ప్రజలకు, నిరుద్యోగులకు ఉన్నటువంటి విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయింది. తెలంగాణ రాష్ట్రం కోసమే పుట్టినటువంటి టిఆర్ఎస్ పార్టీ కాలగర్భంలో నిరుద్యోగుల వల్ల కలిసిపోయిన విషయాన్ని గమనించకుండానే ముఖ్యమంత్రి మాట్లాడు తున్నారు. ఇట్టి విషయలను మేధావులు, జర్నలిస్టులు పాత్రికేయ సంపాదకులు ప్రతిదీ గమనిస్తూ నిరుద్యోగులు చేసిన కృషిని మీడియా ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి గ్రామాలకు వెళ్లి వారి తల్లిదండ్రులను కాళ్ళ వేళ్ళ పట్టుకొని ప్రజలను చైతన్య పరిచి, ఓట్ల ద్వారా మేల్కొల్పి కేసిఆర్ పాలనను ఆదోపాలానికి తొక్కిన చరిత్ర కండ్ల నిండ కనిపించినప్పటికీ అధికార దాహంతో మాట్లాడు తున్న ముఖ్యమంత్రి కి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయి. గత ప్రభుత్వాలు గెలవాలన్నా, ఓడాలన్నా వార్త పత్రికల,సంపాదకీయం , మీడియా ఛానల్ ద్వారా ప్రచారం చేసి ఓడించిన చరిత్ర ఉన్నది. 1982 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టి తెలుగుదేశం పార్టీని అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఈనాడు పత్రిక ప్రముఖ పాత్ర చేపట్టిన విషయాన్ని రేవంతు మరిచి పోతున్నాడు. నాటి పరిస్థితులకు నేటి పరిస్థితులకు వ్యత్యాసము ఏమిటంటే ప్రజలు అప్పటి పరిస్థితులకు అనుగుణ్యంగా మూస పద్ధతి ద్వారా ఓట్లు వేసేవాళ్ళు. నేటి సమాజంలో ఏ పార్టీకైనా ఒక లైపు స్పాను ఉంటుంది. కాలం చెల్లిన పార్టీలకు ఇప్పటి పరిస్థితులలో ఓట్లు దండుకోవాలని అసత్యపు ప్రచారాలతోటి అధికారంలోకి వచ్చి ప్రజలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెపుతారన్న విషయాన్ని తప్పుడు మాటలు చెప్పి మాట్లాడితే అప్పటికప్పుడే ప్రజలు, నిరుద్యోగులు బుద్ధి చెప్పే అవసరం ఆసన్నమవుతుంది. రేవంత్ సర్కారు ఏర్పడిన సందర్భంలో ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణ స్వీకారోత్సవంలో నిరుద్యోగుల వలన గవర్నమెంట్ ఏర్పడిందని సభాముఖంగా చెప్పిన మాటలను తుంగలో తొక్కి ఓడ దాటినంకా ఓడ మల్లప్ప ఓడ దాటిన తరువాత బోడ మల్లప్ప అనే చందంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు.యూట్యూబ్ ఛానల్, జర్నలిస్టులు, పత్రికలు, మీడియా వారు నిరుద్యోగులు ఐక్యంగా కదిలి ప్రభుత్వాన్ని గద్దెదించే అంతవరకు ఐక్యంగా పోరాడి ప్రజలకు ఏ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారో ఆ మాటలను ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకొని మునుముందుకు కదిలి ముమ్మరంగా సాగి సబ్బండ వర్గాలను కలుపుకొని పోయి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఏ విధంగా చెప్పారో అట్టి విషయాలను అమలు పరిచే విధంగా రేవంత్ సర్కారుపై బాణాలను ఎక్కుపెట్టి అమలుపరచుకునే అవసరం నిరుద్యోగులపై, ప్రజలపై ఉన్నది.ఇట్టి విషయాల పైన ఐక్య పోరాటాలు, చేయవలసిన అవసరము ఎంతో ఉంది. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినంతమాత్రాన స్థానిక సంస్థలలో ఓట్లు పడతాయి అనుకోవడం రేవంత్ సర్కార్ దురాలోచన ఇకనుండి అయినా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ముందుకు వెళ్లుతనే ప్రజలు పట్టం కట్టే అవకాశం ఉన్నది. జర్నలిస్టులు, పత్రికలు ప్రజల అవసరాల గుర్తెరిగి ప్రభుత్వ పోకడలను సమన్వయపరిచి పని చేయాలి. కానీ సర్కారుకు వత్తాసు పలికి జోకుడు వ్యవస్థకు స్వస్తి పలికి ముందుకు వెళ్లాలి చరిత్రలో కలము కంటే గొప్పనైనా ఆయుధము ఏది లేదు అన్నా విషయాన్ని మరిచిపోవద్దు. సీఎం రేవంత్ రెడ్డి మాటలను నమ్మి ఇక మోసపోవద్దు. రాష్ట్రం అన్ని రంగా లలో అభివృద్ధి జరిగే అంతవరకు జర్నలిస్టులు, ఎలక్ట్రాన్, ప్రింటు మీడియా మాధ్యమాలు పోరాటాలు ఆపవద్దు.

సీఎంను పదవిలో కూర్చుండబెట్టడానికి జర్నలిస్టులు, నిరుద్యోగులు కారణభూతమయ్యారు. అధికార హోదాను మరిచి ఏగిడిచిన కోడి వలె ప్రకటనలు చేయడం అది బాధ్యతగా ఉన్న సీఎంకు తగదు. పై విషయాలను తెలంగాణ ప్రజలు అన్నిగమనిస్తున్నారు అధికారం శాశ్వతముకాదు. ప్రజలే ఈ చరిత్రకు నిర్మాతలు. ఇకనైనా ప్రజాపాలన ప్రభుత్వంలో ఉన్న పెద్దలు గమనించి ప్రజల బాగోగులు పట్టించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ప్రజలు కోరుకుంటున్నారు.


# ముర్ము వితంతు మహిళ అందుకే... !

## కొండా సురేఖ వివాదస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్:** రాష్ట్ర మంత్రి కొండా సురేఖ్ మరోసారి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 42శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో జరుగుతున్న ధర్నాలో ఈ కామెంట్స్ చేశారు. తన కామెంట్స్ తో తరచూ వివాదాల్లో కూరుకుపోతున్న కొండా సురేఖ్ ఈసారి ఏకంగా దేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును టార్గెట్ చేశారు. బీజేపీ లీడర్లకు కుల పిచ్చి నరనరా పాతుకుపోయిందని విమర్శించారు. ద్రౌపది ముర్ము వితంతువు అయినందునే ఆమెను పార్లమెంట్ కొత్త బిల్డింగ్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీ పిలవలేదని అన్నారు. రాష్ట్రపతి గిరిజన మహిళ కాబట్టే అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి కూడా పిలవలేదని సురేఖ్ సంచలన ఆరోపణలు చేశారు.

# యూఎస్ టారిఫ్‌పై మండిపడ్డ భారత్



Ministry of External Affairs
Government of India

STATEMENT

The United States has in recent days targeted India's oil imports from Russia.

We have already made clear our position on these issues, including the fact that our imports are based on market factors and done with the overall objective of ensuring the energy security of 1.4 billion people of India.

It is therefore extremely unfortunate that the US should choose to impose additional tariffs on India for actions that several other countries are also taking in their own national interest.

We reiterate that these actions are unfair, unjustified and unreasonable.

India will take all actions necessary to protect its national interests.

06 August 2025

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్:** మన దేశంపై అదనపు టారిఫ్స్ విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తప్పుబట్టింది. రష్యా నుంచి ఆయిల్ కొంటున్నందుకు అదనంగా 25 శాతంతో మొత్తం 50శాతం ట్యాక్సులు విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ ఎక్స్ ట్రా టారిఫ్స్ విధించడం అన్యాయం, అసమంజసం అని విదేశాంగశాఖ ప్రకటన రిలీజ్ చేసింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపింది. "రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే చెప్పాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉంటాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధారించడం మా బాధ్యత. ఇతర దేశాలు కూడా తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నాయి. అయిన్నప్పటికీ.. భారత్‌పై అదనపు టారిఫ్స్ వేయడం దురదృష్టకరం అని భారత విదేశాంగ శాఖ ప్రకటనలో తెలిపింది.

# పాత టీడీపీ నేతలు బీఆర్ఎస్‌కు దూరం ?

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్:** బీఆర్ఎస్ సీనియర్ నేతలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ నమ్మలేకపోతున్నారు. ఇప్పటికే చాలామంది కారు దిగి చేయి పట్టుకున్నారు. ఇప్పుడు మరో ముగ్గురిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. రాష్ట్రం ఏర్పాటయ్యాక, టీడీపీ నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చిన సీనియర్ నేతలను కేసీఆర్ దూరం పెడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పోచారం కాంగ్రెస్ లో చేరారు. మాజీ మంత్రులు తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డి పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా కనిపించడం లేదు. ఎర్రబెల్లి అసలు హైదరాబాద్ కి కూడా రాకుండా, పాలకుర్తికే పరిమితమవుతున్నారు. కేసీఆర్ ఈమధ్య కాలంలో చాలా సార్లు పార్టీ ముఖ్యనేతలతో సమావేశం అయ్యారు. ఆ లీడర్లలో తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డి కనిపించలేదు. తలసాని ఈసారి ఎన్నికల్లో పోటీకి కూడా నిరాకరించారు. ఇప్పుడు గొర్రెల స్కాం బయటకు రావడంతో పూర్తిగా సైలెంట్ అయినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం విషయంలో ఈ లీడర్లు ఎవరూ ఓ ప్రకటన కూడా చేయలేదు. ఇక ఎర్రబెల్లి దూరంగా ఉండి.. కేసీఆర్ ను టచ్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. కానీ ఆయన మాత్రం కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నారని ఇప్పటికే చాలా సార్లు ప్రచారం జరిగింది. 10 మంది ఎమ్మెల్యేల అనర్హత విషయం తేలాక మరికొందరు బీఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ లోకి జంప్ అవుతారని సమాచారం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588